ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -220 పేజీలు - 08 వెల - 04/-

మంగళవారం 10 జూన్ 2025

# సరికొత్త విజన్ తో స్వర్ణాంధ్ర...!

## స్వర్ణాంధ్ర కార్యాలయాలను ప్రారంభించిన చంద్రబాబు

- స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలుకు సీఎం చంద్రబాబు శ్రీకారం
- 26 జిల్లా, 175 నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటు
- ప్రతి యూనిట్ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయింపు
- నియోజకవర్గ యూనిట్‌కు ఎమ్మెల్యే ఛైర్మన్‌గా 9 మంది సభ్యులతో బృందం
- వచ్చే రెండేళ్లలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థ అవుతుందని సీఎం ధీమా
- ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం



అమరావతి, **జూన్ 9 ఆంధ్ర ప్రగతి**
రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు...ఎంఎస్ఎంఈలు ఏర్పాటు- చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సేవారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. స్వర్ణాంధ్ర కార్యాలయాలను సచివాలయం నుంచి ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల స్వర్ణాంధ్ర కార్యాలయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడువర్చువల్‌గా ప్రారంభించారు. మిగతా 2లో

# కొమ్మినేని అరెస్ట్

## టీవీ చర్చలో మహిళలపై అసభ్య విమర్శలు

సాక్షి కార్యాలయంపై అమరావతి మహిళల దాడియత్నం

మహిళల పట్ల గౌరవంగా ఉండాలని వెంకయ్య సూచన



అమరావతి, **జూన్ 9 ఆంధ్ర ప్రగతి** టీవీ చర్చలో అమరవాతి మహిళలను వేశ్యయలతో పోల్చడంపై ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ క్రమంలో టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును ఎపి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని జర్నలిస్టు కాలనీలో ఉన్న ఆయన ఇంటికి వెళ్లి శ్రీనివాసరావును అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుండి గుంటూరుకు తీసుకొస్తున్నారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ ... సాక్షిలో కొమ్మినేని నిర్వహించిన చర్చలో జర్నలిస్టు క్రిష్ణంరాజు చేసిన వ్యాఖ్యల పైన పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. దీనిపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో రాజధాని రైతులు, మహిళలు ఫిర్యాదు చేశారు. మిగతా 2లో



## మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం..

మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

సాక్షి జర్నలిస్టుల వ్యాఖ్యలపై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ తీవ్ర ఆగ్రహం

ఒక ప్రాంత మహిళలను అవమానించడం

, అసభ్య పదజాలం వాడటంపై మండిపాటు

2లో.

## 70 ఏళ్ల వృద్ధుడైన కొమ్మినేనిని అరెస్ట్ చేయడం

# కక్షసాధింపులకు పరాకాష్ఠ

- సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్
- తీవ్ర స్థాయిలో స్పందించిన జగన్
- ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపణలు
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారని విమర్శ
- మరో నాలుగేళ్ల తర్వాత అన్నింటికి సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందని స్పష్టీకరణ



అమరావతి, **జూన్ 9 ఆంధ్ర ప్రగతి**
సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుపై వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, భిన్నాభిప్రాయాలను అణచివేస్తోందని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని విమర్శలు గుప్పించారు. కొమ్మినేని అరెస్టు ఈ కోవలో జరిగిన కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు. ఈ మేరకు జగన్ ట్వీట్ చేశారు."ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయి. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారు. ఏడాది కాలంగా చంద్రబాబు గారు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా, మిగతా 2లో



## ఎస్‌జీటీ టీచర్ల బదిలీల ప్రక్రియలో మార్పులు

ఆన్‌లైన్ స్థానంలో మాన్యువల్ కౌన్సెలింగ్‌కు మంత్రి లోకేశ్ ఆమోదం

ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న మంత్రి

ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌లో ఎదురవుతున్న ఇబ్బందుల వల్లే ఈ నిర్ణయం

2లో.

# ప్రతిభకు ప్రోత్సాహం

- ప్రైవేటు కన్నా మిన్నగా ప్రభుత్వ విద్యా సంస్థలు
- వచ్చే నాలుగేళ్లలో అద్భుత ఫలితాలు సాధిస్తాం
- 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నాం
- షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి లోకేశ్



పార్వతీపురం/విజయనగరం, జూన్9: "ప్రైవేటు రంగానికి మించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను అద్భుతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నాం. సంస్కరణల ద్వారా రాబోయే నాలుగేళ్లలో ఉత్తమ ఫలితాలు సాధిస్తాం" అని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్వతీపురంలో సోమవారం నిర్వహించిన షైనింగ్ స్టార్స్ అవార్డు-2025 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## టీపీసీసీ కొత్త కమిటీ

# వచ్చేసింది

- కమిటీలో 27 మంది ఉపాధ్యక్షులు, 69 మంది ప్రధాన కార్యదర్శులు
- ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని, వంశీకృష్ణకు ఉపాధ్యక్ష పదవులు
- ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బసవరాజు సారయ్య కూడా వైస్ ప్రెసిడెంట్లు
- ఎమ్మెల్యేలు వేడ్మ బొజ్జు, పర్ణికారెడ్డి, మట్టా రాఘమయికి ప్రధాన కార్యదర్శి పోస్టులు

హైదరాబాద్: **జూన్ 9 ఆంధ్ర ప్రగతి**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) నూతన కార్యవర్గాన్ని ఏఐసీసీ సోమవారం ప్రకటించింది. ఈ మేరకు ఢిల్లీ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. నూతన కమిటీలో పలువురు సీనియర్లు, యువ నాయకులతో పాటు ప్రస్తుత ప్రజాప్రతినిధులకు కూడా కీలక బాధ్యతలు అప్పగించారు.కొత్తగా ఏర్పాటు చేసిన ఈ టీపీసీసీ కార్యవర్గంలో మొత్తం 27 మందిని ఉపాధ్యక్షులుగా నియమించినట్లు ఏఐసీసీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. ఖ మిగతా 2లో



# చెలరేగిన మావోయిస్టులు

మందుపాతర పేల్చి ఎఎస్పీ హతం

-ఛత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో ఘటన



రాయ్‌పూర్, **జూన్ 9 ఆంధ్ర ప్రగతి**
వరుస ఎన్‌కౌంటర్లతో మావోలు తుడిచిపెట్టుకు పోయారని భావిస్తున్న తరుణంలో వారు విరుచుకు పడ్డారు. మందుపాతరలతో మరోమారు అలసజడి సృష్టించారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి ఒడిగట్టారు. మిగతా 2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# చెలరేగిన మావోయిస్టులు

## మందుపాతర పేల్చి ఎఎస్పీ హతం -ఛత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో ఘటన

**(మొదటి పేజి తరువాయి)**
దోంద్రా సమీపంలో పోలీసు వాహనాన్ని ఐఈడీతో పేల్చేశారు. ఈ ఘటనలో అదనపు ఎస్పీ ఆకాశ్ రావు గిరిపుంజే మృతి చెందారు. డీఎస్పీ, సీఐ సహా పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న అదనపు బలగాలు సంఘటనా స్థలికి చేరుకున్నాయి. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. జూన్ 10వ తేదీన మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసు బలగాలు అప్రమత్తంగా ఉన్నాయి. ఆదివారం మావోలు చిక్వార్ గూడ వద్ద పొక్లెయిన్‌ను దహనం చేశారు. దీంతో ఆ ప్రదేశానికి వెళ్లేందుకు.. కాంటా-ఎరబోరా మార్గంలో ఏఎస్పీ ఆకాశ్‌రావ్, మిగిలిన సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు ప్రెజర్ ఐఈడీని పేల్చారు. దీంతో ఏఎస్పీ తీవ్రంగా గాయపడటంతో.. సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడే ఆయన తుదిశ్వాస విడిచారు.



గాయపడిన వారికి కొంటా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ దాడిపై ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ- సీఎం విజయ్ శర్మ దిగ్భ్రాం÷-రతిని వ్యక్తంచేశారు. ఆకాశ్‌రావ్ మృతికి సంతాపం తెలిపారు. ఆయన యోధుడని కొనియాడారు. ఆయన మృతి విషాద క్షణమన్నారు. మావోయిస్టు పార్టీ అగ్ర నేత మాడ్వి హిడ్మా సొంత గ్రామం పూవర్తి గ్రామ పటేల్ రామయ్యను శనివారం రాత్రి ఘోరంగా హత్య చేశారు. మావోయిస్టులే ఈ ఘాతుకానికి పాల్పడ్డట్లు- తెలుస్తోంది. దాదాపు 15 మంది పదునైన ఆయుధాలతో అతనిపై దాడి చేసి పొడిచి చంపారు. అతడు పోలీస్ ఇన్ఫార్మర్ అనే అనుమానంతోనే ఈ ఘాతుకానికి ఒడికట్టినట్లు తెలుస్తోంది. బస్తర్ డివిజన్‌లోని బస్తర్, బీజాపూర్, దంతెవాడ, కాంకేర్, కొండగావ్, నారాయణ్‌పూర్, సుక్మా జిల్లాల్లో మావోయిస్టుల కార్యకలాపాలను కట్టడి చేయగలిగితే దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని అణిచివేయొచ్చుననే లక్ష్యంతో భద్రతా బలగాలు ఇక్కడ ఆపరేషన్లు మొదలుపెట్టాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2023లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లో 90 శాతం ఈ డివిజన్‌లోనే జరిగాయి. బస్తర్‌పై 'గురి'పెట్టిన బలగాలు మావోయిస్టుల అణిచివేతలో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. మరోవైపు ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌లో భద్రతా దళాలు నిర్వహించిన ఆపరేషన్‌లో భారీ విజయాలు సాధించాయి. గుండెకోట గ్రామం వద్ద మావోల ప్రధాన కార్యదర్శి బసవరాజు, ఇంద్రావతి -టైగర్ రిజర్వులో పార్టీ కేంద్ర కమిటీ- సభ్యుడు సుధాకర్ సహా పలువురిని నేల కూల్చాయి.

------------

# ప్రతిభకు ప్రోత్సాహం

ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లాలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన 95 మందికి, ఇంటర్ ఫలితాల్లో మెరిసిన 26 మందికి అవార్డులు అందించారు. టెన్త్ ఫలితాల్లో మన్యం జిల్లా వరసగా మూడేళ్లు ప్రథమ స్థానంలో నిలిచినందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. "మెరుగైన ఫలితాలు సాధనకు వంద రోజుల యాక్షన్‌ప్లాన్ అమలు చేస్తున్నాం. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. ఇది సంస్కరణల్లో తొలి అడుగు మాత్రమే. మీ ప్రతిభను గుర్తించే బాధ్యత నాది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తిరిగి మీ పాఠశాలలకు సేవ చేయాలి. మీ జూనియర్లలో స్ఫూర్తినింపాలి. పేదరికం నుంచి బయటపడటానికి చదువే ఏకైక మార్గం. కష్టాలను అధిగమించి లక్ష్యాన్ని చేరుకున్నవారే విజేతలుగా నిలుస్తారు. కళాశాలలకు వెళ్లాక పక్కదారి పడితే జీవితాలు నాశనమవుతాయి. డ్రగ్స్‌పై మన ప్రభుత్వం యుద్ధం చేస్తోంది. తప్పు చేస్తే మీతో పాటు మీ తల్లిదండ్రులు ఇబ్బందులు పడతారు. మంచి మెంటార్స్ ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొంది నిరంతరం నేర్చుకోవాలి. విద్యార్థులు జీవితంలో కష్టమైన మార్గాన్ని ఎంచుకుంటే మంచి ఫలితాలొస్తాయి. అందుకు నేనే ఉదాహరణ. ఎన్నికల్లో ఎప్పుడూ టీడీపీ గెలవని మంగళగిరిని ఎంచుకున్నా. 2019లో ఓడిపోయా. అయినా పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాను. మీరు డ్రీమ్ వాల్, గ్రాటిట్యూడ్ వాల్‌పై రాసినవి చూశాను. లిటరసీ రేటులో ఏపీ దేశంలో అత్యంత దిగువన ఉంది. రాబోయే నాలుగేళ్లలో నూరుశాతం అక్షరాస్యత లక్ష్యంగా మిషన్ అక్షర ఆంధ్రాను ప్రకటించామని లోకేశ్ చెప్పారు. విద్యార్థులతో కలిసి వందేమాతరం అంటూ నినదించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. నిత్యం రాష్ట్రం కోసం పరితపించే సీఎం చంద్రబాబు, మాజీ ప్రధాని వాజ్‌పాయ్ నుంచి స్ఫూర్తిపొందానన్నారు.

# టీపీసీసీ కొత్త కమిటీ

**(మొదటి పేజి తరువాయి)**
వీరిలో పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) రఘువీర్‌రెడ్డి, శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు) నాయిని రాజేందర్‌రెడ్డి, వి. వంశీ కృష్ణ ఉన్నారు. అదేవిధంగా, శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీలు) బల్మూరి వెంకట్‌తో పాటు సీనియర్ నేత, మాజీ మంత్రి బసవరాజు సారయ్య కూడా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. టీపీసీసీ కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతం చేసేందుకు 69 మందిని ప్రధాన కార్యదర్శులుగా కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ జాబితాలో కూడా పలువురు శాసనసభ్యులకు ప్రాధాన్యత ఇచ్చింది. ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన వారిలో ఎమ్మెల్యేలు వేద్మ బొజ్జు, పర్ణికారెడ్డి, మట్టా రాఘమయి తదితరులు ఉన్నారు.



# కక్షసాధింపులకు పరాకాష్ఠ

**(మొదటి పేజి తరువాయి)**
ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబుగారు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారు.
తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుగారిని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం? సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్టులు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా? ఇప్పటికీ కొనసాగడం లేదా? ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబుగారు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారు. కొమ్మినేనిగారిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారికాదు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడు. ఆయన నిష్పక్షపాతంగా డిబేట్లు చేయడం తట్టుకోలేక 2014-19 మధ్య ఆ ఛానల్‌పై ( గతంలో, సాక్షి కాదు) ఆంక్షలు విధించారు. ఇప్పుడుకూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్షసాధిస్తున్నారు.
కొమ్మినేని గారి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. చంద్రబాబుగారూ.. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే. అందులో ఏడాది గడిచిపోయింది. నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని, చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండి. చెడు సంప్రదాయాలకు నాందిపలుకుతూ ఇవాళ ఏది విత్తుతారో, రేపు అదే పండుతుంది, అది రెండింతలవుతుందని మర్చిపోకండి" అంటూ జగన్ హెచ్చరించారు.

## కొమ్మినేని అరెస్ట్

**(మొదటి పేజి తరువాయి)**
కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీనివాసరావును అరెస్టు చేశారు. మరోవైపు విజయవాడ ఆటోనగర్‌లోని సాక్షి కార్యాలయం వద్ద అమరావతి మహిళలు ఆందోళనకు దిగారు. కార్యాలయం బోర్డును తొలగించారు. ఈ క్రమంలో సాక్షి యాజమాన్యం కార్యాలయం గేటుకు తాళాలు వేసింది. దీంతో మహిళా నేతలు గేటు ఎక్కి నిరసన తెలిపారు. మహిళలపై అసభ్యకర వ్యాఖ్యల పట్ల జగన్, భారతి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధాని వాసులు, మహిళలు సాక్షి కార్యాలయంలోకి కోడిగుడ్లు విసిరారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో సాక్షి దినపత్రిక కార్యాలయం వద్ద మహిళలు ఆందోళన చేశారు. తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్, తెలుగు మహిళలు ఇందులో పాల్గొన్నారు. సాక్షి కార్యాలయం బోర్డును కూల్చి నిరసన తెలిపారు. ఇదిలావుంటే అమరావతి మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. భూములిచ్చిన రైతులపై కొందరు నోరు పారేసుకోవడం దారుణమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి, సభ్యసమాజం సహించలేనివని చెప్పారు. ఎకరా భూమి ఉన్న రైతులు కూడా రాజధాని కోసం భూములిచ్చారని గుర్తుచేశారు. భవిష్యత్ తరాల కోసం వారు చేసిన త్యాగాలు నిరుపమానమైనవని కొనియాడారు. ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం క్షమించరాని నేరమని, బాధ్యులైన ప్రతిఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వెంకయ్యనాయుడు కోరారు.

## ఎస్‌జీటీ టీచర్ల బదిలీల ప్రక్రియలో మార్పులు

అమరావతి, **జూన్ 9 ఆంధ్ర ప్రగతి**
రాష్ట్రంలోని సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్‌జీటీ) బదిలీల ప్రక్రియలో కీలక మార్పు చోటుచేసుకుంది. ఈ బదిలీల కోసం ఇప్పటివరకు అనుసరిస్తున్న ఆన్‌లైన్ కౌన్సెలింగ్ విధానానికి బదులుగా, మాన్యువల్ పద్ధతిలో కౌన్సెలింగ్ నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిర్ణయించారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు
గత కొంతకాలంగా ఎస్‌జీటీ ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ఆన్‌లైన్‌లో జరుగుతుండగా, దీనివల్ల ఉపాధ్యాయులు పలు సాంకేతిక, ఇతరత్రా సమస్యలు ఎదుర్కొంటున్నారని పలు ఉపాధ్యాయ సంఘాలు మంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. మాన్యువల్ పద్ధతిలో కౌన్సెలింగ్ నిర్వహిస్తే పారదర్శకత ఉంటుందని, తమకు న్యాయం జరుగుతుందని వారు విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు కూడా మంత్రి నారా లోకేశ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆన్‌లైన్ విధానంలోని లోపాలను వివరిస్తూ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మాన్యువల్ కౌన్సెలింగ్‌కు అనుమతించాలని వారు కోరారు. ఉపాధ్యాయ సంఘాలు మరియు ఎమ్మెల్సీల నుంచి వచ్చిన అభ్యర్థనలను, ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌లో ఎదురవుతున్న ఇబ్బందులను సమగ్రంగా పరిశీలించిన మంత్రి లోకేశ్, ఎస్‌జీటీల బదిలీలను మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారానే చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో ఉపాధ్యాయ వర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదలయ్యే అవకాశం ఉంది.

# సరికొత్త విజన్ తో స్వర్ణాంధ్ర

సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం ఇండియా అని అన్నారు. బ్రాండింగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో స్వచ్ఛాంధ్రను అమలు చేస్తున్నామని తెలిపారు. డీప్ టెక్‌తో టెక్నలజీ బాగా పెరిగిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయని తెలిపారు. రెండు నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సప్‌లో ఉంటాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జి, టూల్స్ అన్ని రెడీగా ఉంటాయని అన్నారు. టెక్నాలజీ అనేదీ ఫ్యాషన్ కాదు.. గేమ్ ఛేంజర్ అని తెలిపారు. పేదరికం లేని ఏపీని తయారు చేస్తామని.. అందుకే పీ4 కార్యక్రమం తీసుకువచ్చామని అన్నారు. ఆదాయం పెరగాలని ఆరోగ్యం, ఆనందం ఉండాలని ఆకాంక్షించారు. 26 జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారైనట్లు- తెలిపారు. 26 జిల్లాల్లో రోడ్ మ్యాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధమైనట్లు- చెప్పారు. కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉంటుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయన్నారు. మరొకొన్ని జిల్లాల్లో ఆక్వా, డైరీ ఇలా అందుబాటు-లో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గంలో అనుకూలమైన సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హాస్పిటల్, టూరిజం ఇలా అన్ని రంగాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సేవారంగం నుంచి మనకు 6.3 శాతం ఆదాయమే వస్తోందని, దానిని విస్తరిస్తే ఆదాయం పెరుగుతుందని తెలిపారు. టె-క్నాలజీ అనేది గేమ్ ఛేంజర్. భవిష్యత్‌లో అదే కీలకం. భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయి. ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తాం. దీపం-2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తాం. 21 దేవాలయాల్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశాం. సంక్షేమం, అభివృద్ధిని సమతూకం చేసుకుంటూ
ముందుకెళ్తున్నాం. విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. పీ-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాల్లో సమాంతరంగా జరగాలి. తలసరి ఆదాయంలో విశాఖ ముందుంటే.. శ్రీకాకుళం వెనకబడింది. తలసరి ఆదాయాన్ని ఏటా బెంచ్‌మార్క్ కింద సమీక్ష చేస్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల డయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నర రెట్లు పెరిగింది. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ నగరానికి అనేక పరిశ్రమలు, ఐటీ- సంస్థలు వస్తున్నాయి. విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అవుతున్నాయి. పోలవరం-బనకచర్ల అనుసంధానం చేస్తాం. తిరుపతిని కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేస్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా కూటమి నేతలు ప్రయత్నించాలి. క్షేత్ర స్థాయిలో చూస్తేనే ప్రాజెక్టు పరిస్థితి ఏంటో తెలుస్తుందని చంద్రబాబు అన్నారు.

# మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం..

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ



అమరావతి, **జూన్ 9 ఆంధ్ర ప్రగతి**
రాజకీయ నాయకుల అండతో నడిచే కొన్ని మీడియా సంస్థలు సమాజానికి అత్యంత ప్రమాదకరమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఒక ప్రముఖ మీడియా సంస్థకు చెందిన జర్నలిస్టులు ఒక ప్రాంత మహిళలను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలు, అసభ్య పదజాలం వాడటంపై ఆమె తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు ఆమె విలేకరులతో మాట్లాడుతూ, బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న జర్నలిస్టులు ఇలాంటి అసత్య కథనాలను ఎలా ప్రసారం చేస్తారని ప్రశ్నించారు. విషయాన్ని వివరిస్తూ, "గుంటూరులో 150 ఇన్‌స్టిట్యూట్స్ ఉన్నాయని, అవి ఫీమేల్ సెక్స్ వర్కర్స్‌తో రిజిస్టర్ అయి పనిచేస్తున్నాయని ఓ జర్నలిస్టు అన్నారు. ఇది పూర్తిగా తప్పు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఇచ్చిన డేటా ప్రకారం ప్రతి జిల్లాలో, ప్రతి ఊరిలో ఎంతమంది ఫీమేల్ సెక్స్ వర్కర్స్ ఉన్నారు, ఎంతమంది ఎన్జీఓలు వారితో పనిచేస్తున్నారనేది చాలా స్పష్టంగా ఉంటుంది. ఎవరో చేసిన స్టడీ ఆధారంగా టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిందని కోట్ చేశారు. టైమ్స్ ఆఫ్ ఇండియాలో కూడా ఒక ప్రాంతం పేరు చెప్పలేదు, రాష్ట్రం గురించి మొత్తం చెప్పారు. కానీ వీళ్లు రాజకీయ కారణాలతో దాన్ని వాడుకుని ఒక ప్రాంత మహిళలను అవమానించడం చాలా తప్పు" అని శైలజ అన్నారు.
ప్రభుత్వాలు గానీ, ఎన్జీఓలు గానీ ఎవరైనా సరే, ఇంగ్లీషులో 'ప్రాస్టిట్యూట్స్' అనో, తెలుగులో 'వేశ్యలు' అనో ఎక్కడా వాడరని, 'సెక్స్ వర్కర్స్' అనే పదాన్నే ఉపయోగిస్తారని శైలజ స్పష్టం చేశారు. "అలాంటిది, మహిళలు, పిల్లలు చూసే ఒక పబ్లిక్ ఛానల్‌లో ఆ పదం వాడారంటే అది ఎంత అవమానకరం? అమరావతి ప్రాంత ఆడవాళ్లు ఏం పాపం చేశారు? ప్రభుత్వం అడిగితే రాజధాని కోసం భూములిచ్చారు, త్యాగం చేశారు. ఆ త్యాగానికి ప్రతిఫలంగా గత ఐదేళ్లలో వాళు రోడ్లెక్కారు, పోలీస్ స్టేషన్ల చుట్టూ, మహిళా కమిషన్ చుట్టూ తిరిగారు. ఎక్కడా న్యాయం జరగలేదు. ఇప్పుడు ప్రభుత్వాలు మారి, అమరావతి అభివృద్ధి దిశగా అడుగులేస్తుంటే ఊపిరి పీల్చుకుంటున్న సమయంలో మళ్లీ ఇలాంటి వ్యాఖ్యలు చేసి, ఎవరూ వాడని మాటలతో వాళ్లను కన్నీళ్లు పెట్టేలా చేశారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.
సోషల్ మీడియాలో మాట్లాడినా కొన్ని సెక్షన్లు వర్తిస్తాయని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే శిక్ష పడదని అనుకోవద్దని ఆమె హెచ్చరించారు. "మీడియా చాలా బాధ్యతాయుతంగా ఉండాలి. ప్రజల పక్షాన నిలవాలి, ప్రభుత్వంలోని మంచి చెడులను ప్రజలకు చేరవేయాలి. అలా కాకుండా రాజకీయ నాయకుల నీడలో నడిచే ఛానళ్లు సమాజానికి చాలా ప్రమాదకరం. గతంలో రైతులను 'పెయిడ్ ఆర్టిస్టులు' అని కొన్ని మీడియా ఛానళ్లు అంటే, ఆ రైతులే నా మీదకు దాడికి వచ్చారంటూ ఒక జర్నలిస్ట్ రైతులపై కేసు పెట్టారు. రెచ్చగొట్టడం ఎందుకు, మళ్లీ వాళ్లపై కేసులు పెట్టడం ఎందుకు? పొరపాటు జరిగిందని చెప్పాలి కదా" అని శైలజ ప్రశ్నించారు. ఈ విషయంలో ఇప్పటికే ఒకరిని అరెస్ట్ చేశారని, డీజీపీకి లేఖ రాయడం జరిగిందని తెలిపారు. "ఇది మళ్లీ పునరావృతం కాకుండా జాతీయ మహిళా కమిషన్‌కు కూడా లేఖ రాశాను. వాళ్లు కూడా దీన్ని సుమోటోగా తీసుకుని, కేంద్ర ప్రభుత్వానికి లేదా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు రాసి, ఇలాంటివి మళ్లీ జరగకుండా చూడాలని కోరాను. అధికారాలను దుర్వినియోగం చేయకూడదు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు రాసి, మీడియా ఛానల్ అండ చూసుకుని ఇష్టమొచ్చినట్టు మాట్లాడేవారిపై, అవసరమైతే ఆ ఛానళ్లను మూసివేసే అధికారం కూడా ప్రెస్ కౌన్సిల్‌కు ఉంది, చర్యలు తీసుకోమని మేం సూచిస్తాం" అని శైలజ వివరించారు. మహిళా కమిషన్‌కు నేరుగా అరెస్ట్ చేసే అధికారాలు లేవని, చట్ట ప్రకారం ఎస్పీ లేదా డీజీపీకి చర్యలు తీసుకోమని చెప్పగలమని అన్నారు. "మాకు వచ్చిన ఫిర్యాదు ఆధారంగా లేదా సుమోటోగా కేసు తీసుకుని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని, ఫిర్యాదుదారులను పిలిపించి విచారించే అధికారం మాకుంది. ఏ ఉద్దేశంతో ఆ మాటలు అన్నారో, వారి దగ్గర ఉన్న ఆధారాలు ఏమిటో తెలుసుకుంటాం. వారు చెప్పిన దాంతో మేము సంతృప్తి చెందకపోతే, ఉద్దేశపూర్వకంగా, దురుద్దేశంతో చేశారని తేలితే, శిక్షార్హులని సంబంధిత అధికారులకు తెలియజేస్తాం" అని తెలిపారు. ప్రస్తుతం ఈ కేసులో రెండో వ్యక్తికి, అలాగే సాక్షి మీడియా యాజమాన్యానికి, చీఫ్ ఎడిటర్‌కు సమన్లు సిద్ధమవుతున్నాయని శైలజ వెల్లడించారు. "నిజంగా మహిళల గురించి అంత కన్సర్న్ ఉంటే, 'మా ఛానల్ తప్పు చేసింది, క్షమాపణ కోరుతున్నాం' అని ఒక మాట చెప్పొచ్చు కదా? అది చేయకుండా, అసలు విషయం నుంచి దృష్టి మళ్లించడానికి ఇప్పుడు బయటకొచ్చి మాట్లాడుతున్నారు" అని ఆమె విమర్శించారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామని, ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకూడదని ఆమె స్పష్టం చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 10 జూన్ 2025







# సామాన్య భక్తులకు పెద్దపీట వేయడమే దేవదాయ శాఖ ప్రథమ కర్తవ్యం..!

**చారిత్రాత్మక ఆలయాల కట్టడాలను కాపాడుకుంటాం. బిదేవాలయ ఆస్తులు అన్యక్రాంతం అవ్వకుండా చర్యలు. - దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి.**

**-మహానందీశ్వర స్వామి ఆశీస్సులతోనే నేనింత స్థాయికి ఎదిగాను. - రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**-మహానంది క్షేత్ర అభివృద్ధి కార్యాచరణ కు శ్రీకారం. -అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసిన మంత్రులు ఆనం, ఫరూక్.**

**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 09:**
రాష్ట్రంలోని ఆలయాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేయడమే దేవాదాయ శాఖ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి అన్నారు.లి లిసోమవారం శ్రీశైలం నియోజకవర్గం లోని కామేశ్వరి సహిత మహానందిశ్వర స్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, భూమి పూజ కార్యక్రమాలు స్థానిక శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగాయి. ముఖ్య అతిథులుగా విచ్చేసిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి, రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లకు దేవస్థానం ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, వేద పండితుడు రవిశంకర్ అవధాని బృందం ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు.
మొదట స్వామివారి దర్శనం అనంతరం వేద పండితుల చేతుల మీదుగా మంత్రు లకు వేదాశీర్వచనాలు అందించారు. ఆలయం పరిసరాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను దేవాదాయ మంత్రి ఆనం సమీక్షించారు.రూ.10 కోట్లతో నిర్మించనున్న దేవాదాయ శాఖ 50 వసతి గృహాల సముదాయానికి భూమి పూజ, భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం మంజూరు చేసిన రూ. 3.60 కోట్లతో మొదటి దశ రూ. 1.60 కోట్లతో నిర్మించిన డార్మెటరీని, మిగిలిన రూ. 2 కోట్లతో డార్మెటరీ పైన వసతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన, తమ్మడపల్లి గ్రామంలో మహానందీశ్వర స్వామి దేవస్థానం దత్తత తీసుకొన్న కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ. 1 కోటి రూపాయలతో పున: నిర్మాణ పనులకు భూమి పూజ, రూ.75 లక్షల ఏర్పాటుచేసిన స్టెయిన్ లెస్ స్టీల్ క్యూలైన్ పనులను ప్రారంభించారు. రుద్రగుండ పుష్కరుణి పునరుద్ధరణ పనులు కు శ్రీకారం చుట్టారు.
ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాలోని పరమ పవిత్రమైనటువంటి నవనందుల్లో ప్రధానమైనటువంటి మహానందిలోని నందీశ్వరాలయం ఒకటి. నేడు ఆలయ ప్రాంగణంలో స్వామి వారిని దర్శించుకొని ఆశీర్వచనం తీసుకోవడం జరిగింది. సహచర మంత్రివర్యులు ఫరూక్, శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ తో కలిసి స్వామివారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. మహానంది స్వరాలయంలో స్వయంభు నందీశ్వరుడు ఇక్కడ ఏర్పడడానికి గల కారణం ఆవుల మందలోని గోవులు ఒక పుట్ట దగ్గరకు వచ్చి ఆ పుట్టలో పాలు పోస్తున్న సమయంలో అది చూసిన ఆవుల కాపరి ఆవును మందలించడంతో ఒక్కసారి బెదిరినటువంటి ఆవు పుట్టను తట్టడంతో, అక్కడ నందీశ్వరుడు ప్రత్యక్షమవడంతో ఇది నందీశ్వరాలయం గా మహానందిగా ఉద్భవించింది. ఇది శతాబ్దాల కాలం నుంచి లక్షలాది మంది శైవ భక్తుల రాకతో ఇది ప్రముఖ క్షేత్రంగా విరజిల్లుతుంది.. నేను అయిదు దశాబ్దాల క్రితం సందర్శించడం జరిగింది. ఇప్పుడు ఈ క్షేత్రాన్ని దర్శించడంతో పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి. దేవాదాయ శాఖ మంత్రి హోదాలో నేడు ఈ దేవాలయం దర్శించడం చాలా ఆనందంగా ఉంది. రాష్ట్రంలోని అన్ని ప్రముఖ శైవ క్షేత్రాలను త్వరలోనే దర్శించడం జరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు దేవదాయ శాఖ ను ఘనంగా నిర్వహిస్తున్నాము.
ప్రతి ఆలయంలోకి వచ్చేటువంటి భక్తులకు మా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. త్వరలో అన్ని ప్రముఖ దేవాలయంలో అన్నదానం ఏర్పాట్లకు ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. దేవదాయ శాఖలో ఉన్నటువంటి అర్చకులు దగ్గర నుంచి ప్రతి ఉద్యోగస్తునికి ఇచ్చే జీతాలు రాష్ట్ర ఖజానా నుంచి ఇవ్వడం లేదు మొత్తం డబ్బు భక్తులు ఇచ్చేటువంటి హుండీ కానుకలు, స్వామి వారి నిధులనుంచి మాత్రం ఇస్తున్నాను. కాబట్టి ప్రతి రూపాయి చాలా బాధ్యతయుతంగా ఉపయోగించడం జరుగుతుంది.నంద్యాల జిల్లాలో ఉన్నటువంటి అన్ని ఆలయాలు ప్రముఖమైన ఆలయాల్లో రాతి కట్టడాలు ఉండేలాగా చర్యలు తీసుకుంటాం. ముఖ్యమంత్రి దృష్టిలో కూడా ఈ విషయాన్ని పెట్టి చారిత్రాత్మక





కట్టడాలు ఆధ్యాత్మికత దెబ్బతినకుండా చూస్తాం. ఇప్పటికే చారిత్రాత్మక కట్టడాలు సంపదను కాపాడుకునేందుకు వందల సంవత్సరాలు చెక్కుచెదరకుండా ఆర్కియాలజీ డిపార్ట్మెంట్తో తో మమేకమై శ్రీకాళహస్తి, విజయవాడలోని కనకదుర్గ అమ్మవారి ఆలయం, సింహాచల ఆలయం అభివృద్ధి పనులు పూర్తి చేశాం.ప్రస్తుతం శ్రీశైలంలో పనులు జరుగుతున్నాయి. ఆలయ భూములు అన్యక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశాము. పట్టణ ప్రాంతాల్లో దేవదాయ సంబంధించిన ఆస్తులు ఉంటే వాటిని పక్కా లీజులు ద్వారా ఓపెన్ ఆప్షన్ మార్గంలో లీజుకి ఇస్తామే తప్ప... అమ్మకాలు ముమ్మాటికీ లేవు ఆస్తులు అన్ని దేవుడి పేరు పైనే ఉంటాయి. జిల్లా కలెక్టర్ సమక్షంలో ఒక కమిటీ ఉంటుంది, కలెక్టర్ చైర్మన్ గా ఒక కమిటీ ఉంది. ప్రతి నెలకు ఒకసారి జిల్లా కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ అధికారులతో మీటింగ్ పెట్టవలసి ఉంటుంది. ఎక్కడ కూడా దేవాదాయ శాఖ కు సంబంధించిన భూములు అన్యక్రాంతం కాకుండా చూస్తాము.. విదేశాలలో కట్టే ప్రతి ఆలయాల్లో రాతిని,గ్రానైట్ ను ఆళ్లగడ్డ నుంచి విదేశాలకు తరలిస్తున్నారు. భవిష్యత్తులో మహానంది ఆలయాన్ని పునరుద్ధరణ చేసేందుకు సంప్రదింపులు చేస్తాం. నంద్యాల జిల్లా కి సంబంధించి దేవాదాయ శాఖ దగ్గర మొత్తం 200 ఆలయాలు రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయి, సిక్స్ ఏ, సిక్స్ బి, సిక్స్ సి, సిక్స్ డి కింద ఏడు కోట్ల 34 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసాము ఆలయాల పునరుద్ధరణ కొరకు. వేద పండితులకు సంభావన కింద నెలకు 3000 రూపాయలు ఇస్తున్నాము, కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్నికల హామీల్లో తెలిపిన విధంగా అర్చకుల వేతనాలు పెంచాము. మరో రెండు మాసాల్లో మహానందిని పరిశీలన కోసం వస్తాము.. అభివృద్ధి పనులపై మరోసారి పర్యవేక్షిస్తాను. క్షేత్రానికి మరింత ప్రాధాన్యం కల్పిస్తూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దేవాదాయ శాఖ కట్టుబడి ఉందని మంత్రి ఆనం తెలిపారు.

**మహానందీశ్వర స్వామి ఆశీస్సులతోనే నేనింత స్థాయికి - మంత్రి ఫరూక్.**

మహానంది మండలం గతంలో నంద్యాల నియోజకవర్గంలో ఉండేదని, రాజకీయాలలో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎన్నికైన నాటి నుంచి తనకు మహానందితో ఎంతో అనుబంధం ఉందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. తాను ఇంత స్థాయికి ఎదిగాను అంటే మహానందీశ్వర స్వామి ఆశీస్సులతోనేనని మంత్రి ఫరూక్ అన్నారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా మహానంది మండల ప్రజలతో ఎంతో అనుబంధం కలిగి ఉన్నానని, మహానంది మండలం అభివృద్ధికి, క్షేత్రం అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందని అయన అన్నారు. మహానంది క్షేత్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అభినందిస్తూ, ప్రభుత్వం నుంచి నిధులను విడుదల అయ్యేలా తాను కూడా సహకారం అందిస్తానని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహానంది క్షేత్రాన్ని రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల అభివృద్ధికి దీటుగా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతామని అన్నారు. మహానంది క్షేత్ర అభివృద్ధికి భారీ స్థాయిలో నిధులను విడుదల చేయాలని మంత్రి ఆనం నారాయణ రెడ్డిని ఎమ్మెల్యే బుడ్డా విన్నవించగా నిధుల మంజూరులో ఖచ్చితంగా ప్రాధాన్యత కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఆలయ సిబ్బంది, మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనము కేసులలో ముద్దాయిల అరెస్ట్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూన్ 09:**
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి కుమారి మంద జావళి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, పాణ్యం సిఐ కిరణ్ కుమార్ రెడ్డి, పాణ్యం సిట్ నరేంద్ర కుమార్ రెడ్డి, పాణ్యం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏఎస్ఐ ఎస్ ఎం బాష, క్రిష్ణ మరియు సీసీ ఏ స్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కి దాసు, ఇబ్రహీం, పి సి ఎస్ గంగారం, చిన్న మద్దిలేటి, మాలిక్, కృష్ణమ నాయుడు, నాగరాజ్, సిద్దయ్య, మధుసుధన్ రెడ్డి మరియు వెంకటేశ్వర్లు లు,2025 వ సంవత్సరము నంద్యాల జిల్లాలోని పాణ్యం గ్రామము, రేవనూర్ , చాగలమర్రి,వెస్ట్ గోదావరి జిల్లా,పాలకొల్లు టౌన్, తణుకు రూరల్, కృష్ణ జిల్లా గుడివాడ, నల్గొండ జిల్లాలోని ఇంటికి వేసిన తాళాలు పగలకొట్టి ఇంటిలోనికి ప్రవేశించి ఇంట్లో ఉన్న బీరువాలను పగలగొట్టి దొంగతనం చేసిన కట్ట శివశంకర్ ఏ లద్దు వయస్సు 37 సం %వా/శీ% కట్ట వెంకట రమణ,ఊరు రాయవరం గ్రామము మరియు




మండలము. కోనసీమ అంబేద్కర్ జిల్లా మరియు కోరాడ వెంటేశ్వర రావు, వయస్సు 52 సం %వా/శీ% కోరాడ అప్పారావు, బిక్కవోలు గ్రామము మరియు మండలము,రాజమహేంద్రవరం జిల్లా ఇద్దరిని,
ఈ దినము అనగా 09.06.2025వ తేది సాయంత్రం 4.00 గంటల సమయములో పాణ్యం మండలము, సుగాలిమెట్ట గ్రామము సమీపంలో గల ఆంజనేయస్వామి గుడి, కొత్తచెరువు వద్ద అదుపులోకి తీసుకొని ఇద్దరి వద్ద నుండి సుమారు 1/4 కె జి బంగారు, ఒక కేజీ వెండి ఆభరణములను మరియు కొంత నగదును సీజ్ చెయ్యడమైనది.పాణ్యం పోలీసు స్టేషన్ కేసులో ఈ ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేయడమైనది.గతంలో ఈ ఇద్దరు ముద్దాయిలు ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, రాజమండ్రి, రాజహేంద్రవరం, విజయవాడ, హైదరాబాద్ మరియు గుంటూర్ జిల్లాలలోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిదిలలో జరిగిన ఇంటి దొంగతనము కేసులలో పాల్గొన్నారు. ఈ ముద్దాయిలు గతంలో చేసిన దొంగతములలో రాజమండ్రి సెంట్రల్ జైల్ కు పోయి వచ్చినారు.మొదటి వ్యక్తి కట్ట శివశంకర్ ఏ లద్దు పై సుమారు 20 దొంగతనాలు కేసులు ఉన్నాయి, రెండవ వ్యక్తి కోరాడ వెంటేశ్వర రావు పై సుమారు 40 దొంగతనాలు కేసులు ఉన్నాయి.
ఈ సందర్భంగా కర్నూల్ డీఐజీ కోయల ప్రవీణ్ కుమార్, నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల అడిషనల్ ఎస్పీ యగంధర్ బాబు మరియు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి కుమారి మంద జావళి అల్ఫోన్స్ నిందితుని అరెస్ట్ లో కీలక పాత్ర పోషించిన పోలీస్ ఆఫీసర్స్ ను మరియు వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించడమైనది.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

**బిఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల శ్రీధర్ డిమాండ్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 09:** జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలైన నారాయణ శ్రీ చైతన్య అలాగే మరికొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. 25 వేల నుంచి మూడు లక్షల వరకు నర్సరీ నుంచి పదో తరగతి వరకు అక్రమ వసూలుకు పాల్పడుతున్నారని తెలిపారు. జిల్లాలోని కార్పొరేట్ ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి సౌకర్యాలు లేకపోయినా చదువు పేరుతో తల్లిదండ్రుల దగ్గర నిలువు దోపిడీ చేస్తున్నారని పుస్తకాలు,యూనిఫామ్, షూ ఇలాంటి అమ్మకాలు కూడా స్కూల్ ఆవరణంలోనే అమ్ముతున్నారని స్థానిక విద్యాశాఖ అధికారులు అన్నీ తెలిసి కూడా ఏమి తెలియనట్టు వ్యవహరిస్తున్నారని అలాగే ఫిట్నెస్ లేని బస్సులు నడపడంతో పాటు ఇటువంటి అనుమతులు లేకుండా స్కూలు ఆవరణము హాస్టల్ కూడా నడుపుతున్నారని అలాగే జిల్లా వ్యాప్తంగా అనేక విద్యాసంస్థలకు ఎటువంటి గుర్తింపులు లేకపోయినా స్థానిక అధికారుల అండదండలతో విద్యార్థులను చేర్చుకొని విద్యాసంస్థలు నడుపుతున్నారని విచారణకు ఆదేశిస్తే కార్పొరేటు ప్రైవేటు విద్యాసంస్థల అక్రమాలు బయటకు వస్తాయని తమరు దయ తలచి కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల తో పాటు కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల పై విచారణకు ఆదేశించాలని విన్నవిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కౌశిక్ , విక్రమ్, శివ నందు నాయకులు పాల్గొన్నారు

## డబ్ల్యూ గోవిందిన్నె గ్రామం లో ప్రశాంతం గా ముగిసిన మూల పెద్దమ్మ దేవర వేడుకలు.



బిజిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు, ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ పర్యవేక్షణ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండాడబ్ల్యూ గోవిందిన్నె పెద్దమ్మ జాతర ముగిసినది.భక్తులు పెద్ద సంఖ్య లో జాతర కు వచ్చారు.సుమారు 60 వేల మంది భక్తులు మూల పెద్దమ్మ ను దర్శించుకున్నారు,శాంతిభద్రతలపరంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు



ముందస్తు చర్యలు చేపట్టారు, డ్రోన్ల సీసీ కెమెరాల ద్వారా ప్రతి చోట పరిశీలన చేపట్టి డేగ కన్నుతో భద్రతా చర్యలు చేపట్టినారు.సిబ్బంది,గ్రామ ప్రజల సహకారంతో పెద్దమ్మ జాతర ప్రశాంత వాతావరణంలో ముగిసిందని ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ తెలిపినారు.










# విద్యార్థుల ప్రతిభకు ఉత్తమ పురస్కారాలు.!




**-విద్యార్థులను ప్రోత్సహించేందుకు షైనింగ్ స్టార్స్ అవార్డు.**
**-182 మంది టెన్త్ విద్యార్థులకు, 35 మంది ఇంటర్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రధానం.**
**-పట్టుదల, కృషితో ఉన్నత స్థానాలను అధిరోహించండి.**
**-రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 09:**
టెన్త్, ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థుల ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ అవార్డులను ప్రకటించిందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం చాబోలు రోడ్డులోని ఎఎస్ఆర్ కళ్యాణ మండలంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయి షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డుల పురస్కారం-2025 కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఎంపిపి ప్రభాకర్ రెడ్డి, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రేమాంత్ కుమార్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రెడ్డి, జిల్లా అధికారులు, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ టెన్త్, ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ అవార్డు-2025 పేరిట సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రతి అవార్డు గ్రహీతకు పతకం, రూ.20 వేల నగదు బహుమతి, అప్రిసియేషన్ సర్టిఫికెట్‌తో సత్కరించాన్నారు. విద్యలో నాణ్యత, నైపుణ్యాలను ప్రోత్సహించే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా 182 మంది టెన్త్ విద్యార్థులకు, ప్రభుత్వ, ప్రైవేట్ మేనేజ్‌మెంట్ కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ, ఎంఈసీ, ఒకేషనల్ విభాగాల్లో అత్యధిక మార్కులు సాధించిన 35 మంది ఇంటర్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రధానం చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ/ప్రైవేటు పాఠశాలలో చదివిన విద్యార్థులనే భేదభావం లేకుండా పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో మంచి మార్కులు సాధించిన వారిని ప్రోత్సహించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి విద్యార్థులను మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు అధిగమించాలన్నారు. 10వ తరగతిలో జిల్లాలో 82 శాతం ఉత్తీర్ణత సాధించడం ద్వారా రాయలసీమ జిల్లాలలో నంద్యాల జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టడం జరిగిందన్నారు. అదే విధంగా విద్యార్థుల్లో సాంకేతికతను పెంచడానికి నాక్ విద్యా విధానాన్ని కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి హయాంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్య శిక్షణ వైపు కూడా దృష్టి సారించాలని మంత్రి సూచించారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్ర సమయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేయాలని కోరగా అందుకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.









జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి అలోచనల మేరకు పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించేందుకు గాను ప్రతి జిల్లాలో పెద్ద ఎత్తున షైనింగ్ స్టార్స్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేయడమే కాకుండా ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాలలనే తారతమ్యం లేకుండా కేవలం ప్రతిభనే కొలమానంగా తీసుకుంటూ విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నతస్థాయికి వెళ్లేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అందుకు తగ్గ కృషి చేయాలన్నారు. విద్యార్థులు కోర్ సబ్జెక్టు తో పాటు ఇతర నైపుణ్య మెలకువలను కూడా అభివృద్ధి చేసుకోవడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అన్ని విధాలుగా ఉత్సాహపరుస్తూ ఏ ఒక్క పరీక్షలో తప్పినా వారిని నిరుత్సాహపరచకుండా వెన్ను దట్టి ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో విద్యార్థినిల ఉత్తీర్ణత 60 శాతం పైగా ఉందని మరింత పెంచేందుకు కూడా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా పదవ తరగతిలో తప్పిన పిల్లలకు కూడా అవసరమైన సహాయ సహకారాలను అందజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. విద్యార్థులు కూడా వారి ప్రతిభను దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు ఉపయోగపడేలా కృషి చేయాలన్నారు. అంతకుముందు విద్యార్థులు, తల్లిదండ్రులు వారి మనోభావాలను పంచుకున్నారు. అనంతరం విద్యార్థులకు మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికేట్, మెడల్, 20వేల నగదు బహుమతిని అందజేశారు.















# ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి.!

## -యోగాంధ్ర నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయండి.

**-పిజిఆర్ఎస్ కు 205 ధరఖాస్తులు. -జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్, 09:**
ప్రజా సమస్యలను నాణ్యతతో, వేగవంతంగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ ప్రజా వినతులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించడం ద్వారా అర్జీదారుడు సంతృప్తి చెందే అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా పరిష్కరించిన అర్జీలను కూడా ఎప్పటికప్పుడు ఆడిట్ చేసేలా చూడాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఏ లో ఉన్న 1741 దరఖాస్తులను, రీ ఓపెన్ అయిన 59 దరఖాస్తులను వెంటనే నాణ్యతతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో బియాండ్ ఎస్ఎల్ఏ



వెళ్లకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో వంద శాతం నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఇప్పటి వరకే యోగాంధ్రలో శిక్షణ ఇస్తున్న వారి యొక్క వేదిక, రిజిస్ట్రేషన్స్ పూర్తి కావాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో పౌరుల నమోదు శాతం వంద శాతానికి చేరువలో ఉన్నాయని వంద శాతం పురోగతి సాధించేలా మండల, జిల్లా స్థాయి అధికారులు కృషి చేయాలన్నారు.

**పిజిఆర్ఎస్ లో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు**
గోస్పాడు మండలం, జిల్లెల గ్రామానికి చెందిన సత్యవతి తనకు సర్వే నెం.779/1లో ఒక ఎకరా పొలం ఉందని రీసర్వే చేసిన సమయంలో కేవలం 0.69 సెంట్లుగా ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని మిగతా భూమిని కూడా రీసర్వే చేయించి ఆన్లైన్ లో నమోదు చేయించగలరని జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లె గ్రామానికి చెందిన డి.చెన్నకేవకి సర్వే నెం.117/1లో 8.52 ఎకరాల భూమి ఉందని, సదరు భూమిని కొంత మంది అక్రమంగా ఆక్రమించుకున్నారని తమ పొలాన్ని ఇప్పించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు.
రుద్రవరం మండలం బీరవోలు గ్రామానికి చెందిన వై.విష్ణువర్ధన్ రెడ్డికి సర్వే నెం.216లో 5 ఎకరాల 40 సెంట్ల భూమి ఉందని, సదరు భూమి కోర్టులో ఉండగానే ఇతరులు ఆన్లైన్ లో ఎక్కించుకున్నారని తమ పొలాన్ని తమకు ఇప్పించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 205 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యల నీటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# యోగ ద్వారా శరీరం, మనస్సు ఏకీకృతం చేసే సంపూర్ణ వ్యాయామం.

**బిజాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్, 09:**
యోగ సాధన ద్వారా శరీరం, మనస్సు ఏకీకృతం చేసే ఒక సంపూర్ణ వ్యాయామని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం నుంచి ఇండోర్ స్టేడియం వరకు నిర్వహించిన యోగాంధ్ర ర్యాలీని జాయింట్ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, మెడికల్ అధికారి ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోదర పెద్ద ఎత్తున మహిళలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ యోగ ప్రక్రియ ద్వారా శరీరం, మనస్సు ఏకీకృతం చేసే ఒక సంపూర్ణ వ్యాయామన్నారు. యోగ ద్వారా మానవ దైనందిన జీవితంలో ఎన్నో మార్పులు రావడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒక నెల రోజులపాటు యోగాంధ్ర మాసోత్సావాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లాలో యోగ పట్ల ఆసక్తి ఉన్న వారిని రిజిస్టర్ చేయడంతో పాటు మాస్టర్ ట్రైనర్స్ ద్వారా యోగాలో జిల్లా, మండల, గ్రామ స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. అదే విధంగా ప్రముఖ పర్యాటక, పుణ్యక్షేత్రాల వద్ద భక్తులను యోగ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా 75 సంవత్సరాలు పైబడిన వారిని కూడా గుర్తించి వారికి పూర్తి స్థాయిలో శిక్షణనిచ్చి యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాయం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా వివిధ గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి విశాఖలో జరిగే కార్యక్రమానికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 10 జూన్ 2025

# ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనము కేసులలో ముద్దాయిల అరెస్ట్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూన్ 09:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి కుమారి మంద జావళి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, పాణ్యం సిఐ కిరణ్ కుమార్ రెడ్డి, పాణ్యం సిట్ నరేంద్ర కుమార్ రెడ్డి, పాణ్యం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏఎస్ఐ ఎస్ ఎం బాష, క్రిష్ణ మరియు సీసీ ఏ స్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కి దాసు, ఇబ్రహీం, పి సి ఎస్ గంగారం, చిన్న మద్దిలేటి, మాలిక్, కృష్ణమ నాయుడు, నాగరాజ్, సిద్దయ్య, మధుసుధన్ రెడ్డి మరియు వెంకటేశ్వర్లు లు,2025 వ సంవత్సరము నంద్యాల జిల్లాలోని పాణ్యం గ్రామము, రేవనూర్ , చాగలమర్రి,వెస్ట్ గోదావరి జిల్లా,పాలకొల్లు టౌన్, తణుకు రూరల్, కృష్ణ జిల్లా గుడివాడ, నల్గొండ జిల్లాలోని ఇంటికి వేసిన తాళాలు పగలకొట్టి ఇంటిలోనికి ప్రవేశించి ఇంట్లో ఉన్న బీరువాలను పగలగొట్టి దొంగతనం చేసిన కట్ట శివశంకర్ ఏ లడ్డు వయస్సు 37 సం %వా/శీ% కట్ట వెంకట రమణ,ఊరు రాయవరం గ్రామము మరియు




మండలము. కోనసీమ అంబేద్కర్ జిల్లా మరియు కోరాడ వెంటేశ్వర రావు, వయస్సు 52 సం %వా/శీ% కోరాడ అప్పారావు, బిక్కవోలు గ్రామము మరియు మండలము,రాజమహేంద్రవరం జిల్లా ఇద్దరిని,
ఈ దినము అనగా 09.06.2025వ తేది సాయంత్రం 4.00 గంటల సమయములో పాణ్యం మండలము, సుగాలిమెట్ట గ్రామము సమీపంలో గల ఆంజనేయస్వామి గుడి, కొత్తచెరువు వద్ద అదుపులోకి తీసుకొని ఇద్దరి వద్ద నుండి సుమారు 1/4 కె జి బంగారు, ఒక కేజీ వెండి ఆభరణములను మరియు కొంత నగదును సీజ్ చెయ్యడమైనది.పాణ్యం పోలీసు స్టేషన్ కేసులో ఈ ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేయడమైనది.గతంలో ఈ ఇద్దరు ముద్దాయిలు ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, రాజమండ్రి, రాజహేంద్రవరం, విజయవాడ, హైదరాబాద్ మరియు గుంటూర్ జిల్లాలలోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిదిలలో జరిగిన ఇంటి దొంగతనము కేసులలో పాల్గొన్నారు. ఈ ముద్దాయిలు గతంలో చేసిన దొంగతములలో రాజమండ్రి సెంట్రల్ జైల్ కు పోయి వచ్చినారు.మొదటి వ్యక్తి కట్ట శివశంకర్ ఏ లడ్డు పై సుమారు 20 దొంగతనాలు కేసులు ఉన్నాయి, రెండవ వ్యక్తి కోరాడ వెంటేశ్వర రావు పై సుమారు 40 దొంగతనాలు కేసులు ఉన్నాయి.
ఈ సందర్భంగా కర్నూల్ డీఐజీ కోయల ప్రవీణ్ కుమార్, నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల అడిషనల్ ఎస్పీ యగంధర్ బాబు మరియు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి కుమారి మంద జావళి అల్ఫోన్స్ నిందితుని అరెస్ట్ లో కీలక పాత్ర పోషించిన పోలీస్ ఆఫీసర్స్ ను మరియు వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించడమైనది.

# జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ను ప్రారంభించిన రాష్ట్రమంత్రి ఎన్ఎండి ఫరూక్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్, 09:** స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం విజయవాడ నుండి స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ యాక్షన్ ప్లాన్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ లో వర్చువల్ విధానంలో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలలో ప్రారంభించిన అనంతరం కలెక్టరేట్ లోని జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారితో కలిసి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పేదరికం లేని సమాజం, ఉద్యోగ కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి లాజిస్టిక్స్, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు-బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్..ఇలా 10 ప్రధాన సూత్రాలతో స్వర్ణాంధ్ర-2047 విజన్



డాక్యుమెంట్ యాక్షన్ ప్లాన్ ను రూపొందించడం జరుగుతుందని మంత్రికి వివరించారు. ఇందుకు గాను ప్రతి నియోజకవర్గంలో, ప్రతి జిల్లాలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి కార్యాలయంలో ఐదు మంది సచివాలయ సిబ్బంది చొప్పున ఏడు నియోజకవర్గాల్లో 35 మంది, జిల్లా కేంద్రంలో ఐదు మంది చొప్పున పనిచేయడానికి సుమారుగా 40 మంది సచివాలయ సిబ్బందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు.



అదే విధంగా జిల్లా, నియోజకవర్గాలలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం 10లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ద్వారా దాదాపు 293 రకాల సేవలు వినియోగంలోకి వస్తాయని మంత్రికి జిల్లా కలెక్టర్ వివరించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, సిపిఓ వేణుగోపాల్ తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గాలి వర్షం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

## - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.





**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 09:** ఆదివారం సాయంత్రం కురిసిన వర్షం, విపరీతమైన గాలి వల్ల అరటి, బొప్పాయి, మామిడి పండ్ల తోటలు పడిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, సిపిఎం జిల్లా నాయకులు పి నరసింహ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరు సోమవారం నాడు ఉదయం అల్లినగర, శ్రీనగరం, బుక్కాపురం గ్రామాల్లో వర్షం వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులతో అరటి రైతులు మాట్లాడుతూ ఎకరాకు 70 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టామని, 50 నుండి 60 వేల వరకు కౌలు చెల్లించామని, నేడు అరటిగెల మొదలు దశలో గాలి ,వర్షం వల్ల అరటి చెట్లన్ని పూర్తిగా నేలకు పడిపోవడం వల్ల ఏ మాత్రం పంట చేతికి రాదని, మళ్లీ పంట చేతికి రావాలంటే సంవత్సరం పాటు వేచి ఉండాలని, ప్రస్తుతం పడిపోయిన చెట్లను పొలం నుండి బయటికి ఎత్తివేయాలన్నా ఎకరాకు 30 వేల వరకు కూలీలకు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందువల్ల తాము తీవ్రంగా నష్టపోయాము అని , ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎకరాకు లక్ష రూపాయల వరకు మాకు నష్టపరిహారంగా చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు రైతు సంఘం నాయకులతో ఆవేదనను వెల్లడించినారు.ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు వెంటనే జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ నాగరాజు గారికి ఫోన్లో మాట్లాడి అధికారులు వెంటనే మహానంది మండలంలోని చెట్లు పడిపోయిన గ్రామాల్లోనూ పరిశీలించి, నష్టాన్ని అంచనా వేసి, రైతులను ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు లక్ష రూపాయలు పరిహారంగా ఇవ్వాలని రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లినగరం, శ్రీనగరం, బుక్కాపురం గ్రామాల రైతులు పి వెంకట్ రెడ్డి, వై .బాలయ్య, ఆదినారాయణ రెడ్డి, శివ శంకర్ రెడ్డి, మద్దిలేటి, కాసిం పీరా తదితర రైతుల్లో పాల్గొన్నారు.

# కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్ట్ పై మండిపడ్డ నంద్యాల వైసీపీ నేతలు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 09:** సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసన్ను కూటమి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని ఈ అరెస్ట్ ను నంద్యాల జిల్లా వైసీపీ నేతలు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు డా. దాల్మిల్ అమీర్ బాష, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, జిల్లా ఆర్గనై జింగ్ సెక్రటరీ దేవనగర్ బాష, జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృత రాజ్, మాజీ ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా. శశికళారెడ్డి, జిల్లా సెక్రటరీ శీలం శివనాగిరెడ్డి, జిల్లా మున్సిపల్ వింగ్ ప్రెసిడెంట్ టీపై శివయ్య, జిల్లా క్రిష్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కారురవికుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుపతి, తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు స్థానిక వైసీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.



ఈ సందర్భంగా వైసీపీ నంద్యాల జిల్లా నేతలు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం కక్ష పూరితంగా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మాత్రమే అములు చేస్తున్నదని, రాష్ట్రంలో ప్రజల సంక్షేమం గురించి, అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇటీవల సాక్షి టీవీ నందు సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు నిర్వహించిన ఒక డిబేట్ నందు డిబేట్లో పాల్గొన్న జర్నలిస్ట్ కృష్ణమరాజు మాట్లాడిన మాటలను వైసీపీ పార్టీకి, సాక్షి యాజమాన్యానికి, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు మరియు సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుకు ఆపాదిస్తూ వారిని బాధ్యున్ని చేస్తూ ఆయను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో రాజ్యాంగం అమలు చేయకుండా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మాత్రమే అమలు చేస్తూ అక్రమ అరెస్ట్ లు, సోషల్ మీడియాలో అనవసరపు ట్రోల్స్ చేస్తూ వైసీపీ నాయకులను, మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ కుటుంబ సభ్యులను టార్గెట్ చేయడం తగదన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి పై కూటమి నేతలు దృష్టి సారించాలని అక్రమ అరెస్ట్ లు సరికాదని పేర్కొన్నారు.

# ఈదురు గాలులకు భారీగా అరటి, పప్పాయి పంటలు నేలమట్టం.



**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 09:** మహానంది మండలం, అల్లినగరం,శ్రీ నగరం ప్రాంతంలో నిన్న వీచిన ఈదురుగాలికి,వర్షానికి భారీగా అరటి పప్పాయి, పంట నష్టం ఈ యొక్క ఈదురుగాలుల దెబ్బకు నష్టపోయిన అరటి పప్పాయి పంటలను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రభుత్వం వెంటనే మహానంది మండలానికి అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులను పంపించి నష్ట పరిహారం అంచన వేసి వెంటనే రైతులకు నష్టపరహం అందించాలని చెప్పి న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి రామచంద్రుడు, జిల్లా నాయకుడు పుల్లా నరసింహులు, ఆ ప్రాంత రైతులు పాల్గొనడం జరిగింది.

## 2025 షైనింగ్ స్టార్ ప్రతిభా పురస్కారాలలో

# రావూస్ విద్యార్థుల హవా..!







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 09:** రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా అందించిన షైనింగ్ స్టార్స్ 2025 ప్రతిభా పురస్కారాలలో నంద్యాల జిల్లాలో ఇంటర్ విభాగములో రావూస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధికంగా నలుగురు ప్రతిభా పురస్కారాలు అందుకున్నారని కళాశాల చైర్మెన్ ఎ.యం.వి.అప్పారావు గారు మరియు డైరెక్టర్ ఎ.మోనిచంద్ర తెలిపారు. 1. ఎ. మంజులత 991 (బైపిసి), 2. సి. రవితేజ 989 (ఎంపిసి), 3. ఎం. వైష్ణవి 983 (బైపిసి), 4. డి. సుమంత్ 977 (ఎంపిసి). ఈ అవార్డ్ తో పాటు నగదు బహుమతి 20,000 ఇచ్చిన ప్రభుత్వానికి మరియు జిల్లా కలెక్టర్ గారికి జిల్లా డి.ఐ.ఇ. ఒ.గారికి కళాశాల యాజమాన్యం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు మరియు విద్యార్థిని విద్యార్థులను మరియు తల్లిదండ్రులను అభినందించారు.

# ఐపీఎల్ మ్యాచ్ల బెట్టింగులు పై కఠిన చర్యలు తీసుకోవాలి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 09:** పభుత్వమేయువతకు అవగాహన కల్పించాలి.ఏఐవైఎఫ్ రాష్ట్ర పిలుపులో భాగంగా నంద్యాల జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ దేశవ్యాప్తంగా మరియు జిల్లాస్థాయిలో ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు కేవలం క్రీడ ప్రధానమైన పోటీలు మాత్రమే కాకుండా, కార్పొరేట్ లాభాల కోసం నిర్వహించబడుతున్న భారీ కమర్షియల్ ప్రాజెక్టులుగా మారాయి అందువలన యువతకు బలి చేయడంపై చర్యలు తీసుకోవాలని ఆధ్వర్యంలోజాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు రణత్ యాదవ్, జి నాగరాముడు మరియు ఏఐవైఎఫ్, పట్టణ కార్యదర్శి విష్ణు,ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు హరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ బిర్సాముండా సేవలు చిరస్మరణీయం.

## -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 09:**
జూన్ 9 న భారత స్వాతంత్ర్య సమరయోధుడుశ్రీ బిర్సాముండా వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ బిర్సా ముండా వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారుఈ



సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.శ్రీ బిర్సా ముండా నవంబర్ 15, 1875 న జన్మించాడు. బిర్సా ముండా (1875%-%1900) భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు. ఇతడు ముండా జాతికి చెందినవాడు.19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్, ఝార?ండ్ ఆటవిక ప్రాంతాల్లో బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడు. తద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడు. ఇతడి గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉంది. ఈ విధంగా సత్కరింపబడిన ఏకైక ఆటవిక జాతుల నాయకుడు బిర్సా ముండా.శ్రీ బిర్సా ముండా గారు1900 జూన్ 9 న స్వర్గస్తులైనారు. మన మందరం స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వేడుకుంటున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## మహానంది మండల టాపర్ కు షైనింగ్ స్టార్ అవార్డు.



**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 09:** నంద్యాల జిల్లా వ్యాప్తంగా మెరిట్ విద్యార్థులకు ప్రతిభ షైనింగ్ స్టార్ అవార్డులను అందజేశారు. సోమవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని షేక్ అతీయా తబస్సుమ్ పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 572 మార్కులు సాధించి, కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రూ.20 వేల నగదు, ప్రశంసాపత్రం, మెమొంటో అందజేసి సన్మానించారు. అదేవిధంగా గాజులపల్లె గ్రామంలోని శివరామకృష్ణ పాఠశాల విద్యార్థిని వర్షిని పదో తరగతి ఫలితాల్లో 556 మార్కులు సాధించి, కలెక్టర్ చేతుల మీదుగా, రూ.20వేల నగదు, ప్రశంసా పత్రం మెమొంటో అందుకున్నారు. అనంతరం విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.

## ప్రతిభకు దక్కిన పురస్కారాలు.

### ప్రతిభలో రోల్ మోడల్,మోడల్ స్కూల్ విద్యార్థులు.







**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 09:** పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి షైనింగ్ స్టార్ అవార్డ్ – 2025ను మహానంది మండలం యం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు అందుకోవటం అభినందనీయమని ప్రిన్సిపాల్ కె.లక్ష్మణరావు అన్నారు. సోమవారం నంద్యాలలోని ఏయస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన షైనింగ్ స్టార్ అవార్డ్ ల ప్రధానోత్సవ సభలో కలెక్టర్ జి రాజకుమారి చేతుల మీదుగా పి.కమలాకర్ , జి.చైతన్యశ్రీ, పి.ఉమామహేశ్వరి బాయి లు ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. వీరికి మెడల్ , పురస్కార పత్రం, రూ.20000 వేల నగదు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న విద్యార్థులను పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ప్రభురాజు ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## అంజుమన్ సంస్థ ద్వారా స్కాలర్షిప్స్.. దరఖాస్తులు ఆహ్వానం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 09:** ప్రతి సంవత్సరం లాగే ఈ విద్యా సంవత్సరం (2024-25) పదవతరగతి లో ఉత్తీర్ణత సాధించిన ముస్లిం మైనార్టీ విద్యార్థులకు అంజుమన్ సంస్థ ద్వారా ప్రతి విద్యార్థికి రూ.3000/- స్కాలర్షిప్ ఇస్తున్నట్లు అంజుమన్ అధ్యక్షులు నశ్యం అబ్దుల్ ఖుద్దూస్ తెలిపారు. ఈ సంవత్సరం పదవతరగతి పాస్ అయి, ఉన్నత చదువులు వెళ్ళిబోయే నంద్యాలకు చెందిన ముస్లిం మైనార్టీ విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని శ్రీ ఖుద్దుస్ కోరారు. ఆర్టిసి బస్టాండ్ ఎదురుగా గల అంజుమన్ సంస్థలో ఉచితంగా లభించే దరాఖాస్తు ఫారంలో పూర్తి వివరాలు నింపి 10వ తరగతి మార్క్ లిస్ట్, స్టడీ సర్టిఫికెట్, కళాశాలలో చేరిన ధృవీకరణ పత్రం, రెండు ఫోటోలు జతచేసి జూన్ 30వ తేది లోపు పూర్తి చేసిన దరఖాస్తులను సమర్పించాలన్నారు. స్కాలర్షిప్ పంపిణి తేది తదనంతరం ప్రకటించబడును.

## యాగంటి పల్లె వారి ఆధ్వర్యంలో వికసిత్ సంకల్ప అభియాన్ కార్యక్రమం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జూన్ 09:** నంద్యాల మండలంలోని భీమవరం మరియు బిల్లలాపురం గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లె వారి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమము నిర్వహించడమైనది .ఈ కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త డా.వెంకటేశ్వర్లుగారు మరియు కె వి కె శాస్త్రవేత్త డా. సుధాకర్ పాల్గొని ఖరీఫ్ ముందు చేపట్టవలసిన సన్నద్ధత కార్యక్రమాలపై వివరించారు. రైతులు శాస్త్రీయ సలహాలు పాటించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. భూసార ఆధారిత ఎరువుల యాజమాన్యం మరియు ప్రస్తుత పంటలలో ఎరువుల మోతాదు గురించి వివరించడం జరిగింది. వరి, మొక్కజొన్న పంటలలో విత్తనశుద్ధి, పురుగులు మరియు తెగుళ్ల గురించి రైతులకు వివరించడం జరిగింది.అలాగే వ్యవసాయశాఖ అందిస్తున్న వివిధ పథకాలు అమలు పై జిల్లా వనరుల కేంద్రం , వ్యవసాయ ఉప సంచాలకులు చెన్నయ్య రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ బి టి ఎంఉమామహేశ్వరి, వ్యవసాయ విస్తరణ అధికారులు మణి మోహన్, మహేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు శివ నాయక్, చక్రధర్, అనూష, రైతులు పాల్గొనడం జరిగింది.

## షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల నిరోధక చట్టం పుస్తకం ఆవిష్కరణ.

### -నంద్యాల సబ్ డివిజన్ రెవిన్యూ మెజిస్ట్రేట్ ,సి. విశ్వనాథ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 09:** నంద్యాల సబ్ డివిజనల్ స్థాయిలో 9-6-2025, ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం ,నంద్యాల సబ్ డివిజన్ రెవిన్యూ మెజిస్ట్రేట్, సి. విశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సబ్ డివిజనల్ రెవెన్యూ మెజిస్ట్రేట్ అట్రాసిక్ సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించి , ఎమ్మార్వోలకు పుస్తకాన్ని అందించి, అందులో ఉన్న అంశాలను సెక్షన్లను, రూల్స్ పైన ఈ సమావేశంలో చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, డెవలప్మెంట్ ఆఫీసర్, డివిజన్ స్థాయిలో ఎమ్మార్వోలు, మరియు విజిలెన్స్ కమిటీ సభ్యులు కొమ్ముపాలెం శ్రీనివాస్, రాజేశ్వరి, పాల్గొన్నారు మూడు గంటలు సమావేశంలో అట్రాసిటీ గురైన బాధితుల కొరకు జీవో నెంబర్ 95 ప్రకారం పూర్తి నివేదికలు తయారు చేసి పంపాలని తెలిపారు. కేసు బై కేస్ పూర్తి వివరాలను సంబంధించిన అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. హత్యకు గురైన బాధితుల కుటుంబాలకు ఇంటి పట్టాలు మూడు నెలల రేషన్ 5000 పింఛన్ పూర్తి నివేదికల పంపాలని తెలిపారు స్పెషల్ యాక్ట్ ను అమలుపరచడంలో రెవెన్యూ పోలీసు అధికారులదే పూర్తి బాధ్యతగా ఉంటుందని, సంఘటన జరిగినప్పుడు ,రూల్స్ 6 ,జీవో నెంబర్ .117, 118, 119. ప్రకారం మండలం రెవిన్యూ మెజిస్ట్రేట్, డిఎస్పీ ,సంఘటన స్థలాన్ని కచ్చితంగా సందర్శించి ఐదు అంశాల నివేదికను రూపొందించాలి పంపాలన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి.

### -తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఎఐటియుసి నిరసన.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 09:** ఆంధ్రప్రదేశ్కు మణిహారం లాంటి విశాఖ స్టీల్ను ప్రైవేటీకరణ చేయబోమని కూటమి సర్కార్ స్పష్టం చేయాలని,స్టీల్ ప్లాంట్లో తొలగించిన 5000 మంది కాంట్రాక్ట్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ గాంధీచౌక్ సెంటర్లో సిఐటియు ఏఐటియుసి ల ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, ఏఐటియుసి డిప్యూటీ జిల్లా కార్యదర్శి మురళీధర్, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్,వెంకట లింగం లు, ఏఐటీయూసీ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు, నాయకురాళ్లు సుశీలమ్మ, సావిత్రి, పుట్టుపల్లె శ్రీనివాసులు, సిఐటియు నాయకులు సుబ్బారావు, జైలాన్, ఆంజనేయులతో పాటు మరో 50 మంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, ,ఏఐటియుసి డిప్యూటీ జిల్లా కార్యదర్శి మురళీధర్, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మణిహారం లాంటి స్టీల్ స్టీల్ ప్లాంట్ కోసం విశాఖలో 32 మంది యువకులు, పోరాటం చేసి ప్రాణాలు విడిచారని, వీరి పోరాట త్యాగానికి వామపక్ష పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంతా రాజీనామాలు చేయడమే కాకుండా, ఎంతోమంది రైతులు 26 వేల ఎకరాలకు పైగా పొలాలను ఇచ్చి త్యాగం చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల నాటి నుండి నేటి వరకు విశాఖ స్టీల్ ప్లాంట్ పైన రోజుకో మాట పూటకో మాట మంత్రులు, ఎంపీలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, బిజెపి ప్రభుత్వం గనులను కేటాయించకుండా ఏ విధంగానైనా స్టీల్ ప్లాంట్ ను నష్టాలకు గురిచేసి ప్రైవేటుపరం చేయాలని కుట్ర పడుతున్నదని, అందులో భాగంగా ఏలాంటి పనిలేదని 5000 మంది కార్మికులను అన్యాయంగా, అక్రమంగా ఉద్యోగాల నుండి తొలగించడం చాలా దుర్మార్గమని, కూటమి సర్కార్ అధికారంలోకి రాకముందుకు విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటు పరం చేయకుండా ఆపుతామని గనులను కేటాయించలాగున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రభుత్వమే సేయిల్ లో విలీనం చేసే లాగున కృషి చేస్తామని చెప్పి సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోమని స్పష్టమైన మాటను నేటికీ చెప్పడం లేదని ప్రధాని మోదీ ఏది చెప్తే దానికి తల ఊపుతూ టిడిపి, జనసేన పార్టీలు మోసపుచ్చుతున్నాయని, ఇప్పటికైనా మోదీ కాళ్ల కింద, అడుగులకు మడుగులను వత్తుతు ఉండకుండా ఎంతోమంది పోరాట త్యాగాన్ని గుర్తుచేసుకొని విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడాలని లేకుంటే రాబోయే కాలంలో సిఐటియు ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులను ప్రజలను కలుపుకొని రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధపడతామని, టిడిపి జనసేన బిజెపి పార్టీలను ప్రజల్లో దోషులుగా నిలబెడతామని హెచ్చరించారు.

## రైల్వే సొమ్ము ప్రజలది సోకు బడా కార్పొరేట్లదా.. !

### -కరోనా సందర్భంగా రద్దు చేసిన రైళ్లను కొనసాగించాలి. - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు.



**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 09:** కరోనా సందర్భంగా రద్దుచేసిన ప్యాసింజర్ ఎక్స్ ప్రెస్ రైళ్లను తిరిగి కొనసాగించాలని సొమ్ము ప్రజలది సోకు బడా కార్పొరేట్ దా అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు కేంద్ర ప్రభుత్వం ,రైల్వే ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ అనంతరం సిపిఐ డోన్ పట్టణ కార్యదర్శి మోట రాముడు అధ్యక్షతన ధర్నా నిర్వహించి 30 డిమాండ్లతో డిప్యూటీ స్టేషన్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కె రామాంజనేయులు మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి పూర్వ రాజధాని కర్నూల్ నుండి గుంటూరుకు అదేవిధంగా హుబ్లీ నుండి విజయవాడకు ప్యాసింజర్ రైళ్లు నడిచేవని అదేవిధంగా పేద ప్రజలు కార్మికులు కర్షకులు చిరు ఉద్యోగులు విద్యార్థులు వ్యవసాయ కూలీలు వారి బ్రతుకుతెరువు కోసం దూరప్రాంతాలకు వెళ్లాలంటే రైల్వే ప్యాసింజర్ రైళ్లలో ప్రయాణించేవారని గత నాలుగు సంవత్సరాలుగా వాటిని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని ధనవంతులకి అనుకూలమైన వందేభారత్ లాంటి విలాసవంతమైన ట్రైన్లను ప్రవేశపెట్టారు తప్ప పేద ప్రజల ను పట్టించుకోకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు సామాన్య రైతులు వారి పొలాలను రైల్వే లైన్ల కోసం ఇస్తే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖ బడా కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా వారికి రైల్వేలను దారా దత్తం చేయడం నరేంద్ర మోడీ నిరంకుశ పాలనకి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు సామాన్య ప్రజల డబ్బుతోనే రైల్వే అభివృద్ధి చేసుకుంటూ వారికి కనీసం సౌకర్యాలు కల్పించడంలో ఎందుకు నిర్లక్ష్యమని ప్రశ్నించారు. కరోనాకు ముందు అనేక ప్యాసింజర్ రైళ్ల ద్వారా ప్రజలు సౌకర్యవంతంగా తక్కువ ఖర్చుతో సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేసేవారని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని అన్నారు. లాభాల బాటలో ఉన్న రైల్వే శాఖను నరేంద్ర మోడీ అధికారం లోకి వచ్చిన తర్వాత విలీనం చేసుకుని 200 రైళ్లను రైల్వే స్టేషన్ల నిర్వహణను బడా కార్పొరేట్లకు ధారా దత్త చేశారని ఆరోపించారు. రద్దుచేసిన రైళ్లను అన్నిటిని మళ్ళీ ఇప్పటికైనా పునరుద్ధరించాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాడుతుందని ఆయన హెచ్చరించారు రద్దయిన రైళ్లు కొనసాగించాలని రెండు రోజులపాటు సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందని 1500 మంది స్వచ్ఛందంగా సంతకాలు చేశారని అన్నారు. కర్నూలు డోన్ నంద్యాల ఆదోని గుంతకల్లు ప్రాంతాల రైళ్ల గురించి 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య కే రాధాకృష్ణ డోన్ మండల కార్యదర్శి బి నారాయణ డోన్ పట్టణ, మండల సహాయ కార్యదర్శులు ఎన్ కె రామమోహన్ ఎం పుల్లయ్య ఎస్ హుస్సేన్ పీరా చేతి వృత్తిదారుల జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్ ఏపీ మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవి అమృత రెడ్డి మాధవి ఏఐటీయూసీ అధ్యక్షుడు అన్వర్ %CPI%పార్టీ శాఖ కార్యదర్శులు బాలమద్దయ్య చంద్రశేఖర్ కొండయ్య పాపారాయుడు రంగస్వామి ఏఐవైఎఫ్ నాయకుడు రాఘవేంద్ర ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రద్దు చేసిన ప్యాసింజర్ ఎక్స్ ప్రెస్ రైళ్లను తక్షణమే పునరుద్ధించాలి.

### -సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 09:** నంద్యాల రైల్వే స్టేషన్ దగ్గర సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన ధర్నా జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాజర్ జి. ఉమ్మడి జిల్లా ఏఐటీయూసీ మాజీ డిప్యూటీ సెక్రటరీ మురళీధర్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు మహానంది మండల సిపిఐ కార్యదర్శి సామేలు గోస్పాడు మండల సిపిఐ కార్యదర్శి హరినాథ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రతాప్ మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి విష్ణు హాజరైనారు.

రైల్వే పోలీసు అధికారులతో సిపిఐ నాయకుల వాగ్వాదం అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ నిరంతరం కరువు కాటకాలతో బాధపడుతూ అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాలలో పూర్వ ఆంధ్రప్రదేశ్ రాజధాని అయిన కర్నూలు నుండి నేటి రాజధాని విజయవాడకు కోస్తా ఉత్తరాంధ్ర ప్రాంతాలకు సౌకర్యంగా ఉండే విధంగా నడుస్తున్న రైళ్లను కరోనా సందర్భంగా రద్దుచేసి నాలుగు సంవత్సరాలు గడిచిన నేటికి పునరుద్దిరించక పోవడంతో ప్రతిరోజు విధులు నిర్వహించే ఉద్యోగులు ఉపాధి పొందే చిరు వ్యాపారులు చదువుకునే విద్యార్థులు నిరుద్యోగాలు చేసుకుంటున్న యువకులు రైతులు వ్యవసాయ వలస కూలీలు భవన నిర్మాణ కార్మికులు పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోడ్డు సౌకర్యం లేనందున ప్రజల సౌకర్యార్థం రైళ్లను తక్షణమే పునరాదించాలని మరియు నూతనంగా ఏర్పడిన జిల్లా కేంద్రం నంద్యాల జంక్షన్ నుండి పలు జిల్లాల కేంద్రాల మీదుగా నూతన రైళ్లను నడిపి ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైల్వే శాఖ పై ఒత్తిడి తెచ్చేందుకు సిపిఐ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా7 8 వ తారీకులలో ప్యాసింజర్లతో ప్రజలతో సంతకాల సేకరణ చేసి ఈరోజు అన్ని రైల్వేటేషన్ల దగ్గర ధర్నా నిర్వహించి రైల్వే అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.

ఈ సమస్యలపై స్థానిక మంత్రివర్యులు ఎంపీలను కలిసిన ఇంతవరకు స్పందన లేదు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఏఐటీయూసీ నాయకులు సుబ్బరాయుడు చాంద్ భాష మా భాష కలాం రమేష్ హుస్సేన్ భాష మా భాష తోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మేఘాలయ హనీమూన్ కేసులో ట్విస్ట్

## భర్త రఘువంశీ హత్యకు భార్యనే కుట్ర -భార్య సోనమ్‌ను యూపిలో అరెస్ట్ చేసిన పోలీసులు

న్యూఢిల్లీ, **జూన్ 9 ఆంధ్ర ప్రగతి**

భార్యతో కలిసి హనీమూన్ కు వచ్చిన ఇండోర్ వ్యక్తి మేఘాలయలో దారుణ హత్యకు గురైన ఘటనలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. భార్యనే భర్త హత్యకు కుట్ర పన్నారనే ఆరోపణలపై ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని గాజీపూర్‌లో అతని భార్యను అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మరో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. మేఘాలయ డీజీపీ ఇదాషిషా నోంగ్‌రాంగ్ మాట్లాడుతూ.. 28 ఏళ్ల రాజా రఘువంశీ హత్యకు భార్య సోనమ్ హనీమూన్ సమయంలో హంతకులను నియమించుకుని కుట్ర పన్నారని తెలిపారు. ఇటీ-వల వివాహం చేసుకున్న ఈ జంట మే నెలలో మేఘాలయకు చేరుకుని అక్కడి అందమైన ప్రదేశాలను సందర్శించారు. వారు చివరిసారిగా మే 23న సోహ్రా ప్రాంతంలో కనిపించారు. తర్వాత వారు కనిపించ కుండా పోయినట్లు- వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో జూన్ 2న చిరపుంజి సమీపంలోని సోహ్రారిమ్ వద్ద ఉన్న లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనుగొన్నారు. ఆ జంట అదృశ్యమైన రోజున మరో ముగ్గురు వ్యక్తులతో కనిపించారని స్థానిక టూరిస్ట్ గైడ్ పోలీసులకు చెప్పాడు. తర్వాత 17 రోజులుగా కనిపించకుండా పోయిన సోనమ్ ను ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లోని
రోడ్డు పక్కన ఉన్న ఓ తినుబండారంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రజా హత్య కేసులో ఏం జరిగిందనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.



మేఘాలయలో ఇండోర్ జంట అదృశ్యం కేసులో భార్యను ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాంతో ఈ కేసు కీలకమలుపు తిరిగింది. కాంట్రాక్ట్ కిల్లర్లకు సుపారీ ఇచ్చి భర్త రాజా రఘువంశీని సోనమ్ చంపించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అయితే తన కుమార్తె అమాయకురాలిని ఆమె తండ్రి దేవీసింగ్ పేర్కొన్నారు. నా కుమార్తెకు ఏ పాపం తెలియదు. నా బిడ్డపై నాకు పూర్తి నమ్మకం ఉంది. ఆమె అలా చేసి ఉండదు. ఇరుకుటుంబాల సమ్మతితోనే వారి పెళ్లి జరిగింది. గాజీపుర్‌లోని రోడ్డుపక్కన ఒక హోటల్ వద్దకు ఆమె చేరుకుంది. అప్పుడు ఏడుస్తూనే ఉంది. అక్కడినుంచి ఫోన్ చేసి, తన లొకేషన్ చెప్పింది. పోలీసులు అక్కడికి వెళ్లి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఇంతవరకు నేను నా కుమార్తెతో మాట్లాడలేదు. ఆమె అలా ఎందుకు చేస్తుంది. మేఘాలయ పోలీసులు అబద్ధం చెప్తున్నారు. నా కుమార్తె తనంతటతానుగానే గాజీపుర్‌కు వచ్చింది. ఆమెను మేఘాలయలో అరెస్టు చేయలేదు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నానని వాపోయారు. ఇన్ని రోజులకు తన కుమార్తె ప్రాణాలతో బయటపడినందుకు సోనమ్ తల్లి ఊపిరి పీల్చుకున్నారు. అయితే అల్లుడి హత్య వెనక ఎవరున్నారో తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు. రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. అయితే, ఈ జంట మే 22న ఓ ద్విచక్ర వాహనాన్ని అద్దెకు తీసుకొని మౌలాకియాత్ అనే గ్రామానికి చేరుకున్నట్లు- మేఘాలయ అధికారులు తెలిపారు. అక్కడే వారి ఆచూకీ గల్లంతు కాగా.. 11 రోజులకు రఘువంశీ మృతదేహం బయటపడింది. తాజాగా సోనమ్ ఉత్తరప్రదేశ్‌లోని గాజీపుర్‌లో పోలీసుల ఎదుట లొంగిపోయింది. ఆమెకు సహకరించిన మరో ముగ్గురిని కూడా అరెస్టు చేసినట్లు- తెలిపారు. రఘువంశీని చంపేందుకు అతడి భార్య సోనమ్ తమకు సుపారీ ఇచ్చినట్లు- నిందితులు విచారణలో వెల్లడించారు. ఆమెకు రాజ్‌కుశ్వాహ్ అనే వ్యక్తితో సంబంధం ఉందని, దాంతో ఆమె తన భర్త హత్యకు కుట్ర పన్నిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. సోనమ్ మాకు కాల్ చేసింది. మా సమాచారంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె చాలా భయపడిపోయింది. సోనమ్ లొకేషన్ ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉంది. మధ్యప్రదేశ్‌లో ఇతర అనుమానితుల్ని అరెస్టు చేశారు. ఇక్కడ చాలా తేడా కనిపిస్తోంది. ఆమె చెప్పిన తర్వాతే ఏం జరిగిందనే దాన్ని మేం నమ్ముతాం అని మృతుడి సోదరుడు విపిన్ మీడియాకు వెల్లడించారు.

కాంగ్రెస్,రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికి

## ఘన స్వాగతం పలికేందుకు సిద్ధంగా.. ఉన్నాం..!

కాంగ్రెస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 09:**
నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దాసరి చింతలయ్యకాంగ్రెస్, రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఈనెల 12వ తేదీన నంద్యాల జిల్లా పర్యటన నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ ,లో కొత్త జోష్ కనబడుతుందని జిల్లా నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని రాజకీయ పరిస్థితులను ప్రజా సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్తానని జిల్లాలో కాంగ్రెస్ ను బలోపేతం చేసేందుకు పార్టీ, నేతలతో సమన్వయ కార్యచరణతో ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కి ఘన స్వాగతం. పలికెందుకు పార్టీ నేతలు, కార్యకర్తలు అభిమానులతో మేము సిద్ధంగా.. ఉన్నామని అన్నారు రాబోయే రోజుల్లో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల్లో మన్నన పొందిన నాయకుడిగా ప్రజల మనసులు చిరస్థాయిగా నిలిచిన నాయకుడిగా ఆయన కోరిక మేరకు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేంతవరకు నిద్రాహారాలు వదిలిపెట్టి శ్రమిస్తామని చేసిన వాగ్దానాన్ని వైయస్ షర్మిల రెడ్డి ఆ కోరికను నెరవేర్చడానికి రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల వారు ఎదురుచూస్తున్నారు తప్పనిసరిగా రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసుకోవడానికి షర్మిలారెడ్డి ఆధ్వర్యంలో ప్రజల కష్టాలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పిసిసిమాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, జిల్లా జాయింట్ సెక్రెటరీ సలాం, జిల్లా ఉపాధ్యక్షులు అబ్రహం, అహ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

తిరుమల **జూన్ 9 ఆంధ్ర ప్రగతి** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వేసవి సెలవులు కదగ్గర పడడంతో భక్తులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో వస్తున్నారు. ఆదివారం ఉదయం స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో అన్ని కంపార్ట్‌మెంట్స్ పూర్తిగా నిండిపోయి.. వెలుపల క్యూ లైన్‌లో వేచి ఉన్నారు. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోంది. సోమవరం కూడా రద్దీ కొనసగింది. 88,257 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా.. 45,068 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.68 కోట్లు- అని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఓవైపు వేసవి సెలవులు ముగింపుకు రావడం, మరోవైపు వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రతి రోజు వేలాది మంది భక్తులు తిరుమలకు వస్తున్నారు. మరో వారం రోజుల పాటు- భక్తుల రద్దీ కొనసాగే అవకాశం ఉందని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులకు తగిన ఏర్పాట్లను టీ-టీ-డీ అరేంజ్ చేస్తోంది. ఇటీ-వల కాలంలో మెట్ల మార్గం, రోడ్డు మార్గాల్లో పులులు సంచరిస్తుండడంతో.. భక్తులు రక్షణ కోసం టీటీడీ, ఫారెస్ట్, పోలీసుల అధికారులు చర్యలు తీసుకుంటు-న్నారు.

# ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అస్వస్థత

## మూలపెద్దమ్మ దేవరలో కళ్లు తిరిగి పడిపోయిన అఖిల



నంద్యాల, **జూన్ 9 ఆంధ్ర ప్రగతి :** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అస్వస్థతకు గురయ్యారు. స్పృహ తప్పికిందపడిపోయారు. ఆ వివరాల్లోకి వెళితే.. అఖిల ప్రియ దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నెలో జరిగిన మూల పెద్దమ్మ దేవరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గరుడ దీపాన్ని మోశారు. గరుడ దీపం మోసిన తర్వాత ఆమె అస్వస్థతకు గురయ్యారు. బీపీ కారణంగా స్పృహ తప్పిపడిపోయారు. ఆమెను వెంటనే అంబులెన్స్‌లో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి వైద్యులు ఆమెకు చికిత్స అందిస్తున్నారు. భూమా అఖిల ప్రియ అస్వస్థతకు గురయ్యారని తెలియటంతో టీ-డీపీ శ్రేణులు భారీగా ఆస్పత్రికి చేరుకున్నారు. డబ్ల్యూ గోవిందిన్నె మూల పెద్దమ్మ దేవరకు జిల్లాలో ఎంతో విశిష్టత ఉంది. 11 ఏళ్ల తర్వాత ఇప్పుడు దేవర జరుగుతోంది. ఆదివారం నుంచి దేవర మొదలైంది. మొత్తం మూడు రోజుల పాటు- దేవర జరగనుంది. 8వ తేదీ దేవీ ఉత్సవం జరిగింది. ఈ రోజు(సోమవారం) గండదీప పూజలు జరిగాయి. 10వ తేదీన.. అంటే మంగళవారం ఎల్లమ్మ పూజలు జరుగుతాయి. ఎల్లమ్మ పూజలతో దేవర ముగుస్తుంది. దేవర నేపథ్యంలోనే గోవిందిన్నే జన సంద్రంగా మారింది. బంధుమిత్రులతో గ్రామంలోని ఇళ్లు కళకళలాడుతున్నాయి.

--------

# జర్నలిస్టు కృష్ణంరాజుపై చర్యలు తీసుకోండి

## విజయవాడ సిపికి ఎన్డీఏ మహిళా నేతల ఫిర్యాదు

విజయవాడ, **జూన్ 9 ఆంధ్ర ప్రగతి :**): విజయవాడ పోలీసు కమిషనర్‌ని ఎన్డీఏ కూటమి మహిళా నేతలు సోమవారం కలిశారు. సీనియర్ జర్నలిస్ట్ కృష్ణంరాజుపై సీపీకి ఫిర్యాదు చేశారు. రాజధాని అమరావతి ప్రాంతంలోని మహిళలను అభ్యతరకరంగా ధూషించిన కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ సీపీకి వినతి పత్రం ఇచ్చారు. సీపీని కలిసిన వారిలో టీడీపీ ఏపీ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆషా, బీజేపీ మహిళా నాయకురాలు బొడ్డు నాగలక్ష్మి, జనసేన నుంచి రవి సౌజన్య, కూటమి మహిళా నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా కూటమి మహిళా నేతలు మీడియాతో మాట్లాడారు. రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. రైతులు చేసిన త్యాగానికి ఈ రోజు కృష్ణంరాజు, కొమ్మినేని మాటలు చాలా దారుణంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సాక్షి డిబేట్‌లో రాజధాని అమరావతి మహిళల గురించి అభ్యతరకరంగా మాట్లాడారని వాపోయారు. కృష్ణంరాజు, కొమ్మినేని అలా మాట్లాడటం సరికాదని చెప్పారు. సాక్షి మీడియాకి మొదటి నుంచి రాజధాని అమరావతిపై ఒక చిన్న చూపు ఉందని మండిపడ్డారు. రైతులు చేసిన త్యాగం మరువకూడదని చెప్పుకొచ్చారు కూటమి మహిళా నేతలు. ఆ రాజధాని ప్రాంతంలోనే వైఎస్ భారతిరెడ్డి కూడా ఉన్నారని.. ఇప్పటి వరకు సాక్షి మీడియా ఎందుకు ఖండించలేదని కూటమి మహిళా నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలోని మహిళల గురించి ఈ విధంగా మాట్లాడటం దారుణమని అన్నారు. ఇప్పటికే కొమ్మినేనిని అరెస్టు చేశారని..కృష్ణంరాజుని కూడా వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేస్తామని విజయవాడ పోలీసు కమిషనర్ అన్నారని తెలిపారు. జగన్ తమ రాజధానిలో మీ భార్య, పిల్లలు కూడా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోని మాట్లాడాలని అన్నారు. జగన్ ఎలా మాట్లాడాలో మంత్రి లోకేష్‌ని చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. సాక్షి మీడియా చైర్మన్‌గా వ్యవహారిస్తున్న భారతిరెడ్డి ఇప్పటివరకు ఈ విషయంపై ఎందుకు స్పందించడం లేదని కూటమి మహిళా నేతలు ప్రశ్నల వర్షం కురిపించారు.

# నంద్యాల జిల్లా కేంద్రంలో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయండి.

## -మార్క్ ఫెడ్ ద్వారా రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకును ప్రభుత్వమేకొనుగోలు చేయాలి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 09:**
నంద్యాల జిల్లాలో పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ప్రైవేట్ సంస్థల దోపిడి నుండి రైతాంగాన్ని రక్షించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటీగా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. పొగాకు రైతాంగాన్ని ఆదుకునే విషయంల ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలో కూడా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి, మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా రైతుల వద్ద ఉన్న అన్ని రకాల మొత్తం పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. జిల్లాలో ఆలయన్స్ వన్, జిపిఐ, ఎం. ఎల్, ఐ టి సి, లాంటి కంపెనీలు ముందస్తుగానే క్వింటాలకు 15 వేల రూపాయల నుండి 18 వేల రూపాయల వరకు రేటు ఇస్తామని ఒప్పందం చేసుకుని పంట చేతికి వచ్చిన తర్వాత సకాలంలో కొనుగోలు చేయకుండా, నాణ్యత పేరుతో రేటులో కోత విధిస్తూ, కేవలం ఎకరాకు నాలుగైదు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తూ రైతాంగాన్ని నిట్ట నిలువునా దోపిడీ చేస్తున్నారు. అలాగే కేఎఫ్సి వెరైటీ పొగ పొగాకును జిల్లాలో ఒక కింటా కూడా కొనుగోలు చేయకపోవడం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంఘాల ఆధ్వర్యంలో రైతాంగం చేపట్టిన ఆందోళన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పొగాకు రైతులను ఆదుకునేందుకు 350 కోట్ల రూపాయలు ధరల స్థిరీకరణ కోసం ఈనెల ఐదో తేదీన కేటాయిస్తూ, వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మార్క్ ఫెడ్ ధర రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకును కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి హామీ మేరకు మన నంద్యాల జిల్లాలో వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి, రైతుల వద్ద ఉన్న అన్ని రకాల మొత్తం పొగాకును వెంటనే కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు తో పాటు జిల్లా నాయకులు బొజ్జన్న, పత్తి సుబ్బ నరసయ్య, పెద్ద పుల్లయ్య, ఎన్ సుబ్బారాయుడు, హేమ సుందరయ్య, కృష్ణమూర్తి, నెరవాటి కాశి తదితర రైతు నాయకులతో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారమే

## అధిక ధరలకు పుస్తకాలు, డ్రెస్సులు -ఆందోళనలు వస్తున్నా పట్టించుకోని అధికారులు

విజయవాడ **జూన్ 9 ఆంధ్ర ప్రగతి :**ప్రైవేట్ స్కూళ్లతో పాటు కార్పోరేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారంగానే మారింది. ఫీజుల భారమే అనుకుంటే పుస్తకాలు, డ్రెస్సులు, పెన్నులు, పెన్సిళ్లు అన్నీకూడా వ్యాపర వస్తువులుగా మారాయి. భుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంఇఒ కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకే విద్యార్థులకు పుస్తకాలను ఇవ్వాలి. నోటు- పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటు-ంది. అయితే పాఠ్య పుస్తకాలు, నోటు- పుస్తకాలు విక్రయాల్లో ప్రయివేటు- పాఠశాలల యాజమాన్యాల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి వ్యాపారం చేస్తున్నాయి. పుస్తకాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాల ధరలు రూ. 280 నుంచి 700 వరకు ఉన్నాయి. వీటికి తోడు అదనంగా నోటు పుస్తకాలు కొనుగోలు చేయాల్సి ఉంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్త ఎక్కువగా ఉంటుందనుకున్నా గరిష్టంగా రూ. 1500 మించి ఉండదు. అన్నీ కలిపి పదో తరగతికి కూడా రూ. 2 వేలతో పుస్తకాల ఖర్చు సరిపోవాల్సి ఉంది. అయితే



ప్రయివేటు- పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల మోత
మోగిస్తున్నాయి. ఎల్‌కెజి, యుకెజి తరగతులకే రూ. 3 వేలకు పైగా వసూలు చేస్తున్నాయి. పెద్ద తరగతులకు రూ. 5 వేల నుంచి రూ. 12 వేల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఇక హైదరాబాద్, విజయవాడ, విశ్వాఖ పట్టణాల్లో కేంబ్రిడ్స్ తరహా స్కూళ్లలో
పుస్తకాలకే ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి కనీస 25 వేలు ఖర్చు పెట్టాల్సిం వస్తోంది. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న విద్యార్థుల తల్లిదండ్రుల ఒకే ఒక్క ఆశ కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలకు ఆదాయం తెచ్చి పెడుతోంది. తల్లిదండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు వేలకు వేలు ఫీజుల భారం మోపుతున్నాయి. అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారం, షూ, టీ-షర్ట్ అంటూ అందినకాడికి దోచుకుంటున్నాయి. నిబంధలకు విరుద్ధంగా యూనిఫాం, టై, బెల్టు, బ్యాడ్జీ, షూ ఇలా అన్నీ తమ దగ్గరే కొనుగోలు చేసి తీరాల్సిందేనంటూ ప్రయివేటు-, కార్పొరేట్ విద్యాసంస్థలు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. స్కూళ్లలో మౌలిక వసతుల లేమి, విద్యార్థులకు సరిపడా ఆటస్థలాలు లేవు. తరగతి గదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా, ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరి వసూలు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు- పుస్తకాల దోపిడీ అదనంగా ఉంటోంది. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులూ ప్రశ్నించడం మానేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, ఇతర సామగ్రి విక్రయాలపై విద్యార్థి సంఘాలు ఏటా ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. అయితే దోపిడీని అరికట్టే చర్యలు మాత్రం జిల్లాలో ఎక్కడా కానరావడం లేదు. అధికారుల తీరు కూడా ఇందుకు కారణంగా చూడాలి. కఠిన నిబంధలు ఉంటే తప్ప వీటిని కట్టడి చేయలేమని విద్యార్థి సంఘాలు వాపోతున్నాయి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# చీరలో నభా వయ్యారాలు..
## సో బ్యూటీఫుల్!





ట్రెడిషనల్ లుక్‌లో నభా నటేశ్ మెరిసిపోయింది. సోషల్ మీడియాలో షేర్ చేసిన లేటెస్ట్ ఫొటోషూట్‌లో ఆమె బంగారు రంగు చీర, ఎర్ర మెరూన్ బ్లౌజ్‌తో చక్కగా అలరిస్తోంది. అరుణోదయ కాంతుల్లో సన్నివేశాలుగా కనిపించే ఈ ఫొటోలు ఇప్పుడు అభిమానుల మనసులను గెలుచుకుంటున్నాయి. రెట్రో టచ్‌తో మిళితమైన ఈ లుక్‌తో నభా అందాలను కొత్తగా ఆవిష్కరించింది. ఓ గది మూలలో కూర్చుని పుస్తకం చదివే ఫోటో, మరోక ఫోటోలో బెడ్ పక్కన మెల్లగా తలవంచిన స్టైల్%ా% ఇలా ప్రతి క్షణాన్ని ఒక సంగీత తరంగంలా రూపొందించింది నభా. ఈ ఫొటోలు ఫోటోగ్రాఫీ పరంగానూ, స్టైలింగ్ పరంగానూ కొత్తగా అనిపిస్తున్నాయి. అంతేకాదు, ఈ లుక్‌కి బ్యాగ్రౌండ్‌లో ప్లే అయిన ఏఆర్ రెహ్మాన్ సంగీతం కలవలిసి మరింత మాయాజాలంగా చేసింది. ఈ లుక్ మాములుగా లేదు నభా నటేశ్ తెలుగులో 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో హిట్ అందుకున్నా, ఆ తరువాత వరుస విజయాల్ని అందుకోలేకపోయింది. ఒకింత గ్యాప్ తర్వాత మళ్లీ 'స్వయంభు' సినిమాతో రీ ఎంట్రీ ఇస్తోంది. 'స్వయంభు'లో నిఖిల్ సరసన యాక్షన్ పీరియాడిక్ డ్రామాలో కనిపించనుంది. ఇక 'డార్లింగ్' మూవీకి సంబంధించి ఇప్పటికే గ్లామర్ షాట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నభా నటేశ్ నటనపై నమ్మకంతో పాటు, తన ఫిజికల్ లుక్స్‌పైన కూడా బాగా ఫోకస్ పెట్టింది. రెగ్యులర్‌గా జిమ్ చేస్తూ తన ఫిట్‌నెస్‌ను మెయింటైన్ చేస్తోంది. అదే సమయంలో ఫోటోషూట్ల ద్వారా సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన ముద్ర వేసుకుంటోంది. తాజాగా వచ్చిన ఈ ట్రెడిషనల్ సిరీస్ కూడా ఆమె ఇమేజ్‌కి కొత్త అర్థం చేకూర్చేలా మారింది ఈ ఫోటోలపై అభిమానుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ట్రెడిషనల్ లుక్స్‌లోనూ ఎంత అందంగా కనిపించవచ్చో నభా మరోసారి నిరూపించిందంటూ, అభిమానుల నుంచి మెచ్చుకునే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# 'ఢీ' సీక్వెల్ రెడీ ?



మంచు విష్ణు 'కన్నప్ప'తో పాన్ ఇండియాలో పరిచయమవుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయం సాధిస్తే విష్ణు రేంజ్ మారిపోతుంది. తదుపరి అన్ని పాన్ ఇండియా సినిమాలే చేస్తాడు. విష్ణు ఆలోచనలన్నీ అంతర్జాతీయ రేంజ్ లోనే ఉంటాయి. 'కన్నప్ప' సక్సెస్ అయితే ఏకంగా గ్లోబల్ రేంజ్ లోనే ప్లాన్ చేసే అవకాశం ఉంటుంది. 'కన్నప్ప' షూటింగ్ అంతా న్యూజిలాండ్ లోనే చేసిన సంగతి తెలిసిందే. 'కన్నప్ప' కథకు అక్కడ లోకేషన్లు అయితే బాగుంటుందని 80 శాతం చిత్రీకరణ అక్కడే నిర్వహించారు. అదీ కన్నప్ప రేంజ్. ఇప్పటికే ప్రచారం పనులు కూడా ప్రారంభమయ్యాయి. గుంటూరులో రోడ్ షో నిర్వహించారు. భారీ ఎత్తున ప్రేక్షకులు కనిపిస్తున్నారు. ఆ సంగతి పక్కన బెడితే విష్ణు హీరోగా శ్రీనువైట్ల దర్శకత్వంలో 'ఢీ 'సీక్వెల్ చేసే ఆలోచనలో ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ ఆ తర్వాత మళ్లీ ఈ టాపిక్ తెరపైకి రాలేదు. సీక్వెల్ విషయంలో వైట్ల కంటే విష్ణు సీరియస్ గానే ఉన్నాడు. ఢీ సక్సెస్ అవ్వడంతో సీక్వెల్ చేస్తే బాగుటుంది? అన్నది విష్ణు ఐడియానే. ఈ నేపథ్యంలో కన్నప్ప రిలీజ్ తర్వాత డీ సీక్వెల్ ఆలోచన చేసే అవకాశం ఉందా? అంటే అవుననే అనాలి. అయితే అది 'కన్నప్ప' రిజల్ట్ మీద ఆధారపడి ఉండొచ్చు. 'కన్నప్ప' సక్సెస్ అయితే విష్ణు వెంటనే ఢీ సీక్వెల్ చేసే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఎందుకంటే 'ఢీ' అనేది రీజనల్ మార్కెట్ సినిమా మాత్రమే. అది పాన్ ఇండియా కంటెంట్ కాదు. ఒకవేళ కన్నప్ప ప్రతికూల ఫలితం సాధిస్తే ఢీ సీక్వెల్ వేగంగా చేసే ఛాన్స్ ఉంటుంది. ప్రస్తుతం శ్రీను వైట్ల కూడా అవకాశాలు లేక ఖాళీగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఫాం లో ఉన్నంత కాలం బాగానే కొనసాగాడు. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు సరిగ్గా ఆడ లేదు.







## బాలకృష్ణ అఖండ-2 టీజర్
# రసం బీభత్సం..!

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'అఖండ 2' సినిమా టీజర్ సోమవారం విడుదలైంది. బాలకృష్ణ జన్మదినోత్సవం (జూన్ 10) సందర్భంగా చిత్ర యూనిట్ ఈ ప్రత్యేక కానుకను అభిమానులకు అందించింది. ఈ టీజర్ విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది, అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. టీజర్‌లో బాలకృష్ణ తనదైన శైలిలో పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో అదరగొట్టారని, ఆయన లుక్ కూడా అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోందని టాక్ వినిపిస్తోంది. దీనికి తోడు, ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రాణం పోసిందని, గూస్‌బంప్స్ తెప్పించేలా ఉందని పలువురు ప్రశంసిస్తున్నారు. బాలకృష్ణ చెప్పిన సంభాషణలు, టీజర్‌లోని విజువల్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. గతంలో బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను అందుకున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా 'అఖండ' చిత్రం సంచలన విజయం సాధించి, బాలకృష్ణ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. ఇప్పుడు అదే విజయవంతమైన కాంబినేషన్‌లో 'అఖండ'కు సీక్వెల్‌గా 'అఖండ 2' తెరకెక్కుతుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో సంయుక్త, ఆది పినిశెట్టి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# 'సూపర్ హీరో' చిత్రాలు..
# అప్ కమింగ్ ప్రాజెక్టులు



సూపర్ హీరో చిత్రాలకు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. సరిగ్గా హ్యాండిల్ చేస్తే కచ్చితంగా సినీ ప్రియులు ఓ రేంజ్ లో ఆదరిస్తారని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఇప్పటికే సూపర్ హీరో కాన్సెప్ట్ తో వచ్చిన వివిధ సినిమాలు నేషనల్ వైడ్ గా కూడా హిట్స్ అయ్యాయి. ఇండియన్ మూవీ లవర్స్ ను ఆకట్టుకున్నాయి. అయితే సూపర్ హీరో కాన్సెప్ట్ తో రూపొందుతున్న సినిమాలు ఇప్పుడు కొన్ని షూటింగ్స్ ను జరుపుకుంటున్నాయి. మరికొన్ని సెట్స్ పైకి త్వరలో వెళ్లనుండగా.. ఇంకా కొన్ని ప్రాజెక్టుల కోసం చర్చలు జరుగుతున్నాయి. అయితే సూపర్ కాన్సెప్ట్ తో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న సినిమాల గురించి ఓ సారి మనం తెలుసుకుందాం. ముందు టాలీవుడ్ సినిమాల విషయానికొస్తే.. యంగ్ హీరో తేజ సజ్జా లీడ్ రోల్ లో డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని సూపర్ హీరో మూవీ మిరాయ్ ను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ చేసుకున్న ఆ సినిమా.. సెప్టెంబర్ 5వ తేదీన వరల్డ్ వైడ్ గా.. పాన్ ఇండియా లెవెల్ లో గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు అట్లీ కాంబినేషన్ లో రూపొందుతున్న మూవీ సూపర్ హీరో కాన్సెప్ట్ తో తెరకెక్కుతోందని కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. భారీ వీఎఫ్ ఎక్స్ వర్క్ తో రూపొందనున్న ఆ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుందని టాక్. మెగాస్టార్ స్టార్ చిరంజీవి, బింబిసార ఫేమ్ వశిష్ట కాంబోలో రానున్న సోషియో ఫాంటసీ మూవీ విశ్వంభర.. షూటింగ్ ను ఇప్పటికే కంప్లీట్ చేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతుండగా, సినిమాలో సూపర్ హీరో అంశాలు ఉన్నాయని తెలుస్తోంది. 2025 చివర్లలో మూవీ రిలీజ్ కానుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ లో వీటితోపాటు రవితేజ- మ్యాడ్ ఫేమ్ కళ్యాణ్ శంకర్ మూవీ, ప్రశాంత్ వర్మ అధీర, మహాకాళి చిత్రాలు కూడా సూపర్ హీరో కాన్సెప్ట్ తో రూపొందనున్నాయి! మరోవైపు, బాలీవుడ్ లో క్రిష్-4 సూపర్ హీరో కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. హృతిక్ రోషన్ లీడ్ రోల్ లో నటిస్తూనే.. దర్శకత్వం వహించనున్నారు. బీ టౌన్ స్టార్ నటుడు అమీర్ ఖాన్ హీరోగా కోలీవుడ్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఓ సూపర్ హీరో మూవీ తీయనున్నారు. వచ్చే ఏడాది ఆ సినిమా షూటింగ్ స్టార్ట్ కానుంది. శక్తిమాన్ ఫిల్మ్ అడాప్టేషన్ కూడా సూపర్ హీరో కాన్సెప్ట్ తో రానుంది. మొత్తానికి అప్ కమింగ్ సూపర్ హిట్ చిత్రాలు.. ఎలాంటి హిట్స్ అవుతాయో వేచి చూడాలి.

# నితిన్ 'తమ్ముడు'రిలీజ్ డేట్ ఫిక్స్



హీరోనితిన్ నటిస్తున్న తాజా చిత్రం 'తమ్ముడు'. డైరెక్టర్ శ్రీరామ్ వేణు తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో సప్తమీ గౌడ, వర్ష బొల్లమ్మ, లయ కీలక పాత్రలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్ గురించి మేకర్స్ అప్డేట్ ఇచ్చారు. ట్రైలర్ అనౌన్స్ మెంట్ వీడియో ను వదిలారు. అందులో ఈ నెల 11న సాయంత్రం 5 గంటలకు ట్రైలర్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా జూలై 4 థియేటర్లలో విడుదల కానుంది. కాగా, నితిన్ లాస్ట్ మూవీ 'రాబిన్ హుడ్' తీవ్రంగా నిరాశర్చింది. చాలా రోజులుగా సరైన హిట్ లేని నితిన్.. 'రాబిన్ హుడ్' తో సూపర్ హిట్ కొట్టాలనుకున్నాడు. కానీ ఈ మూవీ ఫ్లాప్ అయ్యింది. దాంతో ఈ సారి ఎలాగైన హిట్ కొట్టి.. మళ్లీ సక్సెస్ ట్రాక్ ఎక్కాలని నితిన్ భావిస్తున్నాడు. మరి ఈ సినిమా అయినా నితిన్ కు కలిసొస్తుందో లేదో చూడాలి.

# కెరీర్ ఈ స్థాయిలో ఉందంటే అదృష్టమే: అవికా గోర్



యంగ్ హీరోయిన్ అవికా గోర్ గురించి పరిచయం అక్కర్లేదు. చిన్నారి పెళ్లికూతురు సిరియల్లో బాలనటిగా ఎంట్రీ- ఇచ్చి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు సంపాదించుకుంది. తర్వాత హీరోయిన్‌గా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన 'ఉయ్యాల జంపాల' చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైన అవికా గోర్.. అనంతరం వరుస సినిమాలు తీసినప్పటికి, హీరోయిన్‌గా బారీ స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. అయనప్పటకి ఈ అమ్మడు ఫలితం ఆశించకుండా లైన్ గా సినిమాలు సిరీస్‌లు తీస్తునే ఉంది. అయితే ఇటివల ఓ అవార్డ్ ఫంగ్షన్‌లో మాట్లాడిన అవికా కాస్త ఎమోషనల్ కామెంట్స్ చేసింది.. 'బాలికా వధు'తో మొదలైన నా కెరీర్ ఈ స్థాయికి ఎదగడం నిజంగా నా అదృష్టం. ప్రేక్షకులు ఈ రోజు నాకు ఈ స్థాయినిచ్చిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు. అధికారిక శిక్షణ లేదా చిత్ర పరిశ్రమ నేపథ్యం లేకుండానే ఈ స్టెజ్‌లో ఉన్నాను. కనీసం నాకు ఇంటి నుంచి కూడా సరైన మద్దతు లేదు. అయినా నటిగా ఒక స్థాయికి ఎదిగినందుకు ఆనందంగా ఉంది. మంచి పాత్రలు వచ్చినప్పుడు బాధ్యతగా నటించి విజయం అందుకునేలా చేయడం ఆర్టిస్టు బాధ్యత. టె-లివిజన్ లేదా సినిమా ఏదైనా సరే నేను ఒకే విధంగా పని చేస్తాను. నేను దానిని తేలికగా తీసుకోలేను. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని ఒడిదుడుకులను అధిగమించి అనుకున్న స్థాయికి చేరతానని తెలిపింది అవికా.